**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 161 | volume: 1, Issue: 161 | గురువారం 08 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## చీఫ్ మినిస్టర్స్ కప్ 2025 రెండో ఎడిషన్‌కు శ్రీకారం



**హైదరాబాద్:** గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ నెలలో జరగనున్న క్రీడా పోటీలకు సంబంధించి చీఫ్ మినిస్టర్స్ కప్‌2025 రెండో ఎడిషన్ పోస్టర్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడలకు మరింత ప్రోత్సాహం ఇచ్చే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.నిఈ క్రీడా పోటీలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ నెల 8 నుంచి 17 వరకు పది రోజుల పాటు టార్చ్ ర్యాలీ కొనసాగనుంది. డిసెంబర్‌లో జరగాల్సిన ఈ పోటీలు వివిధ కారణాలతో వాయిదా పడగా, తాజా షెడ్యూల్ ప్రకారం ఇప్పుడు నిర్వహించేందుకు నిర్ణయించారు.నిపోటీల నిర్వహణ షెడ్యూల్‌ను పరిశీలిస్తే, ఈ నెల 17 నుంచి 22 వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు జరగనున్నాయి. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు మొత్తం 44 రకాల క్రీడల్లో శాట్స్ ఆధ్వర్యంలో పోటీలను నిర్వహించనున్నారు.నిఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, శాట్స్ ఎండీ సోనీబాల తదితరులు పాల్గొన్నారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, పోటీ స్ఫూర్తి పెంపొందించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.

## శ్రీల ప్రభుపాద జీవితం నుంచి నాయకత్వ పాఠాలు




**న్యూఢిల్లీ:** భారత ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ న్యూఢిల్లీలోని ఉపరాష్ట్రపతి నివాసంలో గురువారం "సింగ్, డాన్స్ అండ్ లీడ్: శ్రీల ప్రభుపాద జీవితం నుంచి నాయకత్వ పాఠాలు" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ గ్రంథాన్ని రచయిత హిందోల్ సేన్‌గుప్తా రచించారు.నిఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, విలువలు, సేవాభావం, నైతిక స్పష్టతతో కూడిన నాయకత్వమే సమాజాన్ని ముందుకు నడిపిస్తుందని అన్నారు. ఏ.సి. భక్తివేదాంత స్వామి ప్రభుపాద జీవితం ఆనందభరితమైన, భాగస్వామ్యాత్మకమైన, లక్ష్యోన్నత నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయన బోధనలు తరతరాలుగా అనేక మందిని ప్రేరేపిస్తున్నాయని ఉపరాష్ట్రపతి ప్రశంసించారు.నిఈ కార్యక్రమంలో కేంద్ర సంస్కృతి, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. అలాగే అక్షయ పాత్ర ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఇస్కాన్ బెంగళూరు అధ్యక్షుడు మధు పండిత్ దాస్, అక్షయ పాత్ర ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు, ఇస్కాన్ బెంగళూరు సీనియర్ ఉపాధ్యక్షుడు చంచలపతి దాస్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.నిఆధ్యాత్మికతతో పాటు సామాజిక బాధ్యతను మేళవించిన నాయకత్వమే భవిష్యత్‌కు దారి చూపుతుందని వక్తలు అభిప్రాయపడ్డారు. శ్రీల ప్రభుపాద జీవితం ఆధారంగా రూపొందిన ఈ గ్రంథం యువతకు, నాయకులకు మార్గదర్శకంగా నిలుస్తుందని వారు పేర్కొన్నారు.

## ప్రేమ వివాహానికి అంగీకారం లభించక విషాదాంతం



**రంగారెడ్డి జిల్లా:** : రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మేడిపల్లి గ్రామంలో హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ప్రేమ వివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఒక రోజు తేడాలో ఇద్దరూ ప్రాణాలు కోల్పోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.నిమేడిపల్లి గ్రామానికి చెందిన మహేశ్ (20), అదే గ్రామానికి చెందిన ఓ బాలిక (16) గత నాలుగు నెలలుగా ప్రేమలో ఉన్నట్లు తెలిసింది. బాలిక ఇబ్రహీంపట్నంలోని కార్తికేయ కాలేజీలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఆమె మృతి విషయం తెలిసిన మహేశ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనై, బుధవారం పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.నిఈ దుర్ఘటనతో రెండు కుటుంబాల్లోనూ తీవ్ర విషాదం నెలకొంది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ వివాహాల విషయంలో కుటుంబాల మధ్య సంభాషణ, అవగాహన అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## చైనాలో ఉలిక్కిపడ్డ పర్యాటకులు





**జిన్‌జియాంగ్:** జిన్‌జియాంగ్ ప్రాంతంలో ప్రకృతి ఒక్కసారిగా ఉగ్రరూపం దాల్చింది. శీతాకాలం కావడంతో పూర్తిగా మంచుతో కప్పబడి గడ్డకట్టిన నది, అనూహ్యంగా ఉప్పొంగింది. నదిలో పేరుకుపోయిన భారీ మంచు ఒక్కసారిగా కరిగి ప్రవాహాన్ని ముంచెత్తడంతో అక్కడ ఉన్న పర్యాటకులు భయాందోళనకు గురయ్యారు.నిగడ్డకట్టిన నదిని చూడటానికి వచ్చిన పర్యాటకులు, ప్రశాంతంగా ఉన్న దృశ్యం క్షణాల్లోనే మారిపోవడంతో పరుగులు తీశారు. మంచు పలకలు విరిగిపడుతూ, నది ఉగ్రంగా ప్రవహించడం స్థానికులను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదని ప్రాథమిక సమాచారం.నిఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నెటిజన్లు దీనిని 'మంచు సునామీ'గా అభివర్ణిస్తూ వ్యాఖ్యలు చేస్తున్నారు. ప్రకృతి మార్పులు ఎంత వేగంగా, ఎంత తీవ్రంగా సంభవిస్తున్నాయో ఈ దృశ్యం స్పష్టంగా చూపుతోందని పలువురు అభిప్రాయపడుతున్నారు.నిమంచు కరిగే సమయంలో ఇలాంటి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. పర్యాటకులు శీతాకాలంలో గడ్డకట్టిన నదులు, సరస్సుల వద్ద మరింత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## 2026లో భారత నౌకాదళంలోకి 19 యుద్ధ నౌకలు



**న్యూఢిల్లీ:** భారత నౌకాదళం 2026 సంవత్సరంలో ఏకంగా 19 యుద్ధ నౌకలను సేవలోకి తీసుకురానుంది. ఇది ఒక్క ఏడాదిలోనే భారత నౌకాదళ చరిత్రలో అతిపెద్ద బలవృద్ధిగా నిలవనుంది. ఈ పరిణామం దేశీయ నౌకా నిర్మాణ సామర్థ్యం ఎంతగా అభివృద్ధి చెందిందో స్పష్టంగా చూపిస్తోంది.నిఈ నౌకాదళ విస్తరణలో ఆధునిక నీలగిరి తరహా స్టెల్త్ ఫ్రిగేట్లు ప్రధానంగా ఉండనున్నాయి. అత్యాధునిక సాంకేతికతతో నిర్మితమైన ఈ నౌకలు రాడార్‌కు చిక్కకుండా పనిచేయగల సామర్థ్యంతో పాటు, బహుముఖ యుద్ధ సామర్థ్యాలను కలిగి ఉంటాయి. గతంలో యుద్ధ నౌక నిర్మాణానికి 8 నుంచి 9 సంవత్సరాలు పట్టేదిగా ఉండగా, ఇప్పుడు కేవలం 6 సంవత్సరాల్లోనే నిర్మాణం పూర్తిచేయగల స్థాయికి భారత్ చేరుకుంది.నికృత్రిమ మేధస్సు ఆధారిత సమన్విత నిర్మాణ విధానం, ఆధునిక డిజైన్ సాఫ్ట్‌వేర్, 250 టన్నుల బ్లాక్‌లుగా విభజించిన మాడ్యులర్ నిర్మాణ పద్ధతి, అత్యంత ఖచ్చితమైన ఇంజినీరింగ్ ఈ పురోగతికి కీలకంగా నిలిచాయి. ఇవన్నీ కలిసి దేశీయ నౌకా నిర్మాణ రంగాన్ని మరింత బలోపేతం చేశాయి.నిఅయితే, ఈ విస్తరణ చైనా నౌకాదళంతో పోలిస్తే ఇంకా పరిమితంగానే ఉందని నిపుణులు చెబుతున్నారు. చైనా 2030 నాటికి సుమారు 435 యుద్ధ నౌకలతో అతిపెద్ద నౌకాదళాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయినప్పటికీ, భారత నౌకాదళం చేపడుతున్న ఈ బలవృద్ధి ఇండో పసిఫిక్ ప్రాంతంలో దేశ భద్రతా వ్యూహానికి కీలకంగా మారనుంది.నిమొత్తంగా, 2026లో జరిగే ఈ నౌకాదళ విస్తరణ భారత ఆత్మనిర్భర్ రక్షణ తయారీ విధానానికి, సముద్ర భద్రతా సామర్థ్యాల పెంపుకు ఒక చారిత్రక మైలురాయిగా నిలవనుందని రక్షణ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు



**హైదరాబాద్ :** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డికి స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ నోటీసులు జారీ చేసింది. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది.నిదర్యాప్తులో భాగంగా, రేవంత్ రెడ్డి విపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో కొండల్ రెడ్డి ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు ఆధారాలు లభించాయని సమాచారం. ఈ నేపథ్యంలో ఆయన వాంగ్మూలం నమోదు చేసుకునేందుకు విచారణకు పిలిచినట్లు అధికారులు తెలిపారు.నిఇదే కేసులో మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలకు కూడా ఎస్ఐటీ నోటీసులు పంపింది. మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, చిరుమర్తి లింగయ్యలను కూడా రేపు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రావు తండ్రి కొండలరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావులకు కూడా ఇలాంటి నోటీసులు అందినట్లు అధికారులు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఎస్ఐటీ దర్యాప్తు కొనసాగుతోందని, సంబంధితులందరి వాంగ్మూలాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## సర్పంచిగా ఎన్నికైన మిత్రుడిని సన్మానించిన మిత్ర బృందం



**వేములవాడ జనవరి 7 (మన వార్త ప్రతినిధి కొమురవెల్లి సంతోష్ కుమార్)** ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలలో వట్టెంల గ్రామ సర్పంచిగా ఎన్నికైన రంగు వెంకటేశం గౌడ్ ని ఆత్మీయంగా సన్మానించిన మిత్రులు తను ఇలాంటి పదవులు ఇంకెన్నో పొందాలని కోరుతూ శుభాకాంక్షలు తెలపడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో సంతోష్ కుమార్,నవీన్, అజయ్ కుమార్, అనిల్, సంతోష్ పాల్గొన్నారు.

## బీసీ సబ్ ప్లాన్ నిధులు వెంటనే అమలు చేయాలి...




**–టీఆర్పీ మండల అధ్యక్షులు అల్లెపు ప్రశాంత్...**

**ఎల్కతుర్తి జనవరి 07 మన వార్త ప్రతినిధి** తెలంగాణ రాజ్యాధికారం పార్టీ సెంట్రల్ కమిటీ ఆదేశాల మేరకు బుధవారం రోజున మండల అధ్యక్షులు అల్లపు ప్రశాంత్ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. నిఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికారం పార్టీ మండల అధ్యక్షుడు అల్లపు ప్రశాంత్ మాట్లాడుతూ, బీసీ సబ్ ప్లాన్ నిధులను ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కేటాయించిన బీసీ సబ్ ప్లాన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తున్నదని ఆరోపించారు. నిబీసీ సబ్ ప్లాన్ నిధులు సక్రమంగా అమలు కాకపోవడం వల్ల బీసీ వర్గాలు అభివృద్ధిలో తీవ్రంగా వెనుకబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బీసీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో కేటాయించి బీసీల సామాజిక ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడాలని డిమాండ్ చేశారు. నిలేనియెడల రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ రాజ్యాధికారం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉవ్వెత్తున నిర్వహించి, బీసీల హక్కులను సాధించుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి తిరుపతి రమేష్ చందు రత్నాకర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఇంద్రనగర్ లో ముగ్గుల పోటీల విజేతలకు సన్మానం

**–మహిళలను అన్ని రంగాలలో పాల్గొనాలి...**

**–మహిళలతోనే రాష్ట్రము గ్రామాల అభివృద్ధి...**

**–ఇందిరానగర్ గ్రామ సర్పంచ్ అంబాల రాజ్ కుమార్...**

**ఎల్కతుర్తి జనవరి 7 మనవార్త ప్రతినిధి** ఎల్కతుర్తి మండలం లోని ఇందిరానగర్ గ్రామంలో బుధవారం నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలను గ్రామ సర్పంచి అంబాల రాజు



శాలువలతో సన్మానించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన సాతూరి ప్రవళిక, గంగారపు రవళి, కడారి నవ్యశ్రీ, కడారి నవ్య, దాసరపు మరియాలకు బహుమతులను అందజేశారు. నిఈ సందర్భంగా సర్పంచ్ అంబాల రాజ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మహిళల ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని మహిళలను ప్రోత్సహించడం ద్వారా గ్రామాభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అంబాల రాజుతో పాటు ఉప సర్పంచి కోరే లావణ్య, వార్డు సభ్యులు కడారి సుధాకర్, నక్క రాకేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి గబ్బేట స్వామి, వివో అధ్యక్షురాలు గొర్రె శ్రీలత, విఓఏ తాడూరి సుమలత, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## జమ్మికుంట పట్టణంలోని 12వ వార్డు కౌన్సిలర్ బరిలో తంగేళ్ల కృష్ణమోహన్



**–అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా...**

**–ప్రజలకు సేవ చేసేందుకే కౌన్సిలర్ బరిలో పోటీ...**

**జమ్మికుంట, జనవరి 7(మనవార్త)** జమ్మికుంట 12వ వార్డుకు చెందిన తంగెళ్ల కృష్ణమోహన్ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో స్థానిక ప్రజల అభిప్రాయం మేరకు రిజర్వేషన్ అనుకూలిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాను అని తెలిపారు. అదేవిధంగా వీరి కుటుంబం సైతం కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవ చేసిన అనుభవం మరియు ప్రజలలో కలిసిపోయి పేదలకు అండగా నిలిచే గుణం వీరి కుటుంబానికి ఉన్న గొప్ప బలం. తంగేళ్ల కృష్ణ మోహన్ కుటుంబంలో నుండి మాతృమూర్తి అయిన తంగళ్ల లక్ష్మీకాంతమ్మ మూడుసార్లు 12వ వార్డు నుంచి పోటీ చేసి మంచి మెజార్టీతో గెలిచి అభివృద్ధిలో తనదంటూ ముద్ర వేసుకున్నారు. ఇదే స్ఫూర్తితో తంగేళ్ల లక్ష్మీకాంతమ్మ కుమారుడు తంగేళ్ల కృష్ణమోహన్ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో జమ్మికుంట 12వ వార్డు నుంచి పోటీ చేస్తారని తెలిపారు. 12వ వార్డు ప్రజలు తనకు ఈసారి కౌన్సిలర్‌గా అవకాశం ఇస్తే ప్రతి ఇంటికి కుటుంబ సభ్యుడిగా మెదులుతూ వార్డును అభివృద్ధి పథంలో తీసుకువెళ్తానని అన్నారు.

## జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం




**సిద్దిపేట జిల్లా,జనవరి 7, మన వార్త ప్రతినిధి** సురక్షితమైన ఆహారం ప్రజలకు అందేలా పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి ఫుడ్ సేఫ్టీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సురక్షితమైన మంచి ఆహారాన్ని ప్రజలకు అందించాలనేది ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలలో పనిచేసే వంట వారికి, చిన్న పిల్లలకు ఆహారం అందించే అంగన్వాడి కార్యకర్తలకు దశలవారీగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలలో మధ్యాహ్న భోజనం అందించే వారికి, పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సదస్సులను నిర్వహించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా గల హోటల్స్, రెస్టారెంట్లు ఇతర ఆహార వ్యాపారులు విధిగా అనుమతులు పొంది నియమ నిబంధనలు పాటిస్తూ నాణ్యమైన ఆహారాన్ని ప్రజలకు అందించేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. తనిఖీలలో భాగంగా నిత్యవసర పాలు, నూనెలు ఇతర పదార్థాలు తప్పనిసరిగా క్షుణ్ణంగా తనిఖీ చేసి వాళ్ల మీద శాఖ పరిరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు, పాఠశాలలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి వారి ద్వారా ఇంకా ఎక్కువమందికీ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో ఆహారం చాలా ముఖ్య పాత్ర పోషిస్తున్నందున అధికారులు, ఆహార వ్యాపారులు ఇతర సంస్థలు నియమ నిబంధనలు పాటించి మంచి సురక్షితమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలని అన్నారు. నిఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తి, జిల్లా ఆరోగ్యశాఖ అధికారి పి. అమృత,జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ధనరాజ్, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, ఫుడ్ సేఫ్టీ అధికారి జయరాం, జిల్లా సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబద్ పోలీస్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవం చేసిన జిల్లా ఎస్పీ...



**ముస్తాబాద్, వార్త జనవరి 07** శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. బుధవారం రోజున ముస్తాబద్ పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులకు,సిబ్బందికి శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని,ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలన్నారు. విధి నిర్వహణకై అంకితమైన పోలీసుల సంక్షేమన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈశిబిరాలను పోలీసులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈశిబిరంలో ప్రముఖ వైద్యుల బృందం పాల్గొని వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, ఆరోగ్య సూచనలు అందించారు. రోజువారి పని ఒత్తిడి,ఫీల్డ్ పనులు,రాత్రి పూట డ్యూటీ కారణంగా వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇలాంటి వైద్య శిబిరాలు పోలీస్ సిబ్బందికి ఎంతో ఉపయుక్తమని,వైద్యులు పేర్కొన్నారు. ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ యాజమాన్యంతో పాటు ఇందులో పాల్గొన్న వైద్య నిపుణులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో సి.ఐ మొగిలి, ఎస్.ఐ గణేష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లంతకుంటలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు...



**–మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడంపై హర్షం...**

**ఇల్లంతకుంట,జనవరి 07 (మన వార్త ప్రతినిధి);**మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా నియమించడాన్ని హర్షిస్తూ ఇల్లంతకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం సంబరాలు నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి నేతృత్వంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వెంకట రమణారెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్,టీపీసీసీ కోఆర్డినేటర్,రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి,మాజీ ఫ్యాక్స్ చైర్మన్ ఐరెడ్డి మహేందర్రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,అధికార ప్రతినిధి పసువుల వెంకన్న,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేశం,ఏఎంసీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు తీగల పుష్పలత గౌడ్,మండల మహిళా అధ్యక్షురాలు జ్యోతి,అంతగిరి ఆలయ చైర్మన్ కొలపురి అంతగిరి పాల్గొన్నారు. అలాగే మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురేందర్ రెడ్డి,వెంకట్ రెడ్డి,వీరేశం,ఆయా గ్రామాల సర్పంచులు మామిడి రాజు,భూమయ్య,చంద్రారెడ్డి,విజయ్ గౌడ్,వెంకట్రాంరెడ్డి,ఉపసర్పంచులు,వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో రైతన్నలకు ఎరువుల సెంటర్ ఏర్పాటు..

**–రైతుల సమస్యపై స్పందించిన వెల్జీపురం సర్పంచ్ నాయిని నవీన్ కుమార్..**

**ఇల్లంతకుంట,జనవరి 07 (మన వార్త ప్రతినిధి);** ఇల్లంతకుంట మండలంలోని వెల్జీపురం గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్



రైతన్నల ఎరువుల కొరత సమస్యను గమనించి,స్థానిక ఎమ్మెల్యే సహకారంతో సొంత గ్రామంలోనే ఎరువుల సెంటర్ ఏర్పాటు చేయించారు. గతంలో పాక్స్ డైరెక్టర్‌గా సేవలందించిన అనుభవంతో,ప్రస్తుతం సర్పంచిగా కూడా రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పరిష్కార మార్గాలు చూపుతున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఎరువుల కొరత కారణంగా రైతులు మండల కేంద్రానికి వెళ్లి ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా,వెంటనే స్పందించి గ్రామంలోనే ఎరువుల సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. దీంతో ఇకపై రైతులు దూర ప్రయాణాలు చేయాల్సిన అవసరం లేకుండా,అవసరమైన ఎరువులు సొంత ఊరిలోనే అందుబాటులోకి రావడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సర్పంచ్ కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ...



**ఇల్లంతకుంట,జనవరి 07 (మన వార్త ప్రతినిధి);**ఇల్లంతకుంట మండలంలోని వెల్జీపురం గ్రామ సర్పంచ్ నాయిని నవీన్ కుమార్ తాత నాయిని రాజిరెడ్డి ఇటీవల మృతి చెందగా,ఆయన కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,ముస్కనిపేట సర్పంచ్ కోమటి రెడ్డి బాస్కర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఉట్కూరి వెంకట రమణ రెడ్డి,గుడిసె ఐలయ్య,తిప్పపురం సర్పంచ్ రమేష్,తెనుగువారి పల్లె సర్పంచ్ వంచే చంద్రారెడ్డి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోళ్ళకోమటి శంకర్ యాదవ్, మాజీ సర్పంచ్ గుండ వెంకటేశం,కాంగ్రెస్ పార్టీ నాయకులు మూల బాల్ రెడ్డి,చిలివెరి స్వామి రెడ్డి,బొజ్జ శ్రీనివాస్,సుధగొని బాలయ్య,మాందాటి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల గురించి ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష...

**సిద్దిపేట జిల్లా,జనవరి 7, మన వార్త ప్రతినిధి** బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ జిల్లాలోని ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద నిర్మాణంలో ఉన్న పనుల,ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల గురించి ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు. నిఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ఆయా




గ్రామంలో ఏంజీ ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన పనులు అంగన్వాడి భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు, సబ్ సెంటర్, గ్రామ మహిళా సమాఖ్య, ఫుడ్ గ్రేన్ స్టోరేజ్, ఆయా పాఠశాలలో ప్రహరీ గోడ, మరుగుదొడ్ల నిర్మాణాల పైన సమీక్షించారు. ఆయా గ్రామంలో స్థల కొరత గల గ్రామాల్లో సర్పంచ్, పంచాయతీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించి స్థల అన్వేషణ చెయ్యాలని డిపిఓ ను ఆదేశించారు. స్థలం ఉండి పనులు మొదవలవ్వని వాటిని వెంటనే పనులు మొదలు పెట్టీ యుద్ద ప్రతిపాదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒక ప్రణాళిక ప్రకారం పనుల్లో ప్రతి వారం పురోగతి సాధించాలని నిర్మాణంలో ఉన్న పనులు ఫిబ్రవరి 15 వరకు పూర్తి చెయ్యాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థలం దొరకని గ్రామాల్లో పనులను రద్దు చెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జడ్పీ సీఈవో రమేష్, డిపిఓ రవీందర్, డి ఈ ఓ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఈ చిరంజీవులు, ఏ ఈ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సత్వర న్యాయం,విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి..

**–వార్షిక తనిఖీ సందర్భంగా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే.ఐపీఎస్...**

**రాజన్న సిరిసిల్ల,జనవరి 07 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో



బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఐపీఎస్ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు,వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాల వివరాలు,స్టేషన్ రికార్డులు,భౌగోళిక మ్యాప్‌లను సవివరంగా తనిఖీ చేసి,క్రైం హాట్‌స్పాట్స్ గురించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పెండింగ్ కేసులు,కోర్టు కేసులు,దర్యాప్తులో ఉన్న కేసులను సమీక్షించి,అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని,ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి బాధితులకు చట్ట ప్రకారం న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గతంతో పోలిస్తే నేరాల రేటు తగ్గుముఖం పట్టిందని,కేసుల దర్యాప్తులో వేగవంతమైన చర్యలు,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని చెప్పారు. పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానం పాటిస్తూ పరిశుభ్రతను కాపాడాలని, ఫైళ్లను క్రమపద్ధతిలో ఉంచాలని,ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అలాగే పోలీస్ శాఖ వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని,సమస్యలున్నపుడు వాటిని దృష్టికి తెచ్చాలని సూచించారు. పోలీస్ అధికారులు తరచూ గ్రామాలను పర్యటిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించాలి. అసాంఘిక కార్యకలాపాలు లేదా శాంతిభద్రతకు విఘాతం కలిగించే అంశాలపై వెంటనే సమాచారం అందించేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థను పటిష్టం చేయాలని,మహిళల భద్రత,సైబర్ నేరాల నివారణ,మాదక ద్రవ్యాల నిర్మూలన,యువతలో చట్ట పట్ల గౌరవం పెంపొందించేందుకు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ మొగిలి,ఎస్.ఐ అశోక్ సహా ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## 18న జరిగే శతాబ్ది ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయండి

**–ముఖ్య అతిథులుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి...**
**–సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా రాక...**
**–సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు...**

**మధిర జనవరి7( మన వార్త):** మదిర నియోజక వర్గం బోనకల్ లో ఈ నెల 18న జరిగే శతాబ్ది ఉ



త్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు కోరారు. మండలంలోని గోవిందాపురం(ఎల్)లో ఉత్సవ ముగింపు సభను జయప్రదం చేయాలని కోరుతూ సన్నాహాక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ,భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు,త్యాగాలు,విజయాలు సాధించిందని అన్నారు దున్నేవాడికే భూమి,భూమి కోసం భుక్తి కోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం మట్టి మనుషులు నడిపిన మహత్తర పోరాటమే తెలంగాణ సాయుధ పోరాటమన్నారు. నిజాం నిరంకుశ పాలనలో కాసిం రజ్వీ, రజాకారులు, దేశముఖు, జమీందారులు, భూస్వాములు జరిపిన అమానుష కాండలో 4500 కమ్యూనిస్టులు నెలకొరిగారన్నారు. సిపిఐ పోరాట పటిమతో రజాకారుల పాలన నుంచి 3000 గ్రామాలకు విముక్తి కలిగిందని, 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేశారని గుర్తుచేశారు. అటువంటి పోరాటాలు నిర్వహించిన గ్రామాలలో గోవిందాపురం(ఎల్)కు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. సంపూర్ణ స్వాతంత్రం తీర్మానం ప్రవేశ పెట్టిన మొదటి రాజకీయ పార్టీ సిపిఐ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషిందన్నారు. ప్రభుత్వాలు కార్మిక, కర్షక,ప్రజావ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ పేద ప్రజల పక్షాన నిలిచేది సిపిఐ అన్నారు. జనవరి 18న ఖమ్మంలో 5 లక్షల మందితో జరిగే భారీ ప్రజా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ ముగింపు ఉత్సవాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, సిపిఐ జాతీయ కార్యదర్శి డి రాజా, ఆయా దేశాల, రాష్ట్రాల కార్యదర్శులు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎస్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జక్కుల రామారావు, మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్,యర్రగాని వెంకటేశ్వరరావు, ఏఐవైఎఫ్ యూత్ నాయకులు జక్కుల నిఖిల్ తదితరులున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి...



**నార్సింగి జనవరి 7 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీరామ్ ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా హాజరు రిజిస్టర్, ల్యాబ్, ఫార్మసీ స్టోర్, ఆస్పత్రి పరిసరాలను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది సమయ పాలన పట్ల ప్రత్యేకంగా స్పందిస్తూ సిబ్బంది ఇలానే సమయ పాలన పాటించాలని అన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, కేంద్రానికి వచ్చే రోగులకు అందించాల్సిన చికిత్స, వైద్య పరీక్షలు, ఇవ్వాల్సిన మందులు ఇతర విషయాల పై వైద్య అధికారి డాక్టర్ రవి కుమార్, పీ.హెచ్.ఎన్.ఓ రేణుక, ఎం.పీ.హెచ్.ఈ.ఓ శ్రీనివాస్, సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు



**సిద్దిపేట జిల్లా,జనవరి 7,( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట త్రీ టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ జాగృత దివాస్ పురస్కరించుకొని సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత కాలంలో జరుగుతున్న సైబర్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిద్దిపేట త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ వివరించడమైనది. నిఅపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని సూచించడమైనది, బ్యాంక్ వివరాలు, ఓటీపీ,లు ఎవరికీ చెప్పకూడదని స్పష్టం చేశారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించడమైనది. అనంతరం, సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు పిల్లల ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులు వేశారు. విజేతలకు బహుమతులు అందజేయడమైనది. నిఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ , వైస్ ప్రిన్సిపల్ శ్వేత , అధ్యాపక బృందం, త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన సర్పంచ్ మోహన్ నాయక్...



**చిన్న శంకరంపేట జనవరి 7 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం కామారం తండా గ్రామంలో సర్పంచ్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వడ్డీ లేని రుణాలు అందించడం జరుగుతుందని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం బాగుంటుందని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా ముందుకు సాగడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మోహన్ నాయక్ తో పాటు ఉపసర్పంచ్ విజయ పంచాయతీ కార్యదర్శి స్వర్ణలత ఐకెపి సీసీ యశోద తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

### మచ్చ బొల్లారం సీనియర్ నాయకుడు మూల ప్రశాంత్ రెడ్డి

**–నూతన సంవత్సర శుభాకాంక్షలు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, జనవరి 7 మన వార్త:**తెలంగాణ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను నూతన సంవత్సర సందర్భంగా మల్కాజ్గిరి నియోజకవర్గ 191 డివిజన్ మచ్చ బొల్లారం సీనియర్ నాయకుడు మూల ప్రశాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా



ఆయనకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజలకు కొత్త సంవత్సరం శుభప్రదంగా ఉండాలని ఆకాంక్షించారు. నిఈ సమావేశం అత్యంత సానుకూల వాతావరణంలో సాగింది. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ముఖ్యంగా మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని మౌలిక సదుపాయాల అభివృద్ధి, రహదారులు, తాగునీటి సమస్యలు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి ప్రజలకు నిత్యావసరమైన అంశాలపై మూల ప్రశాంత్ రెడ్డి కేటీఆర్ దృష్టికి తీసుకువచ్చారు. నిఅలాగే యువత, మహిళలు, నిరుద్యోగులు, పేద వర్గాల సంక్షేమానికి టిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో అమలు చేసిన పథకాలు ప్రజల్లో మంచి స్పందన పొందాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పార్టీ ప్రజల సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. నికేటీఆర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బిఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని, రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకునే ప్రతి నిర్ణయం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి ప్రతి నాయకుడు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నిమూల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, కేటీఆర్ దూరదృష్టి గల నాయకత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందని ప్రశంసించారు. బిఆర్ఎస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, మచ్చ బొల్లారం డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. నిఈ సమావేశం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత చురుకుగా నిర్వహించేందుకు దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. నూతన సంవత్సరం రాష్ట్రానికి, ప్రజలకు శాంతి, అభివృద్ధి, సంక్షేమాన్ని తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి...

**–శ్రీమతి వి రజని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి...**

**పెబ్బేరు.జనవరి 07(మన వార్త ప్రతినిధి)** రోడ్డు భద్రత నియమాలను పాటించాలి అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి రజని అన్నారు.బుధవారం వనపర్తి జిల్లా పెబ్బేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు బాలికల




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు రోడ్ భద్రత వారోత్సవాలలో మరియు నేషనల్ యూత్ డే వారోత్సవాలలో భాగంగా మోటార్ వెహికల్ యాక్ట్ మరియు డ్రగ్స్ నివారణ మరియు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ వాహనదారులు రహదారులపై సూచించిన రోడ్డు భద్రత గుర్తులను అనుకరించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలను తగ్గించవచ్చని తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ను ధరించి వాహనాలు నడపాలని సూచించారు. విద్యార్థులతో మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాము అని 18 సంవత్సరాలు దాటిన తరవాత వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా జువైనల్ జస్టిస్ బోర్డులో మోటార్ వెహికల్ యాక్ట్ మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమాలలో జూనియర్ సివిల్ జడ్జ్ అశ్విని, మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ సైదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్, సైకియాట్రిస్ట్ పుష్పలత, పానల్ లాయర్ పుష్పలత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రావు, పానెల్ లాయర్స్ శిరీష్ చంద్ర, న్యాయవాది బాల నాగయ్య,జేజేబి మెంబర్ గిరిజ మరియు పారా లీగల్ వాలంటీర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్‌పై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది



**సిద్దిపేట జిల్లా, జనవరి 7, మన వార్త ప్రతినిధి** బుధవారం కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం రోడ్ సురక్ష అభియాన్/ రహదారి భద్రత అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళాశాల నందు విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ పై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. వ్యాసరచన పోటీలో అద్భుత ప్రదర్శన చేసిన ముగ్గురు విద్యార్థులు పి సాయిచరణ్, బి గౌతమ్ కృష్ణ, బి నాగార్జున, విద్యార్థులకు ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ , ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్ విద్యార్థులకు బహుమతులు అందించారు, మరియు విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ అండ్ రోడ్ సేఫ్టీ మైనర్స్ డ్రైవింగ్ చేయకూడదని వాళ్లకి వివరించి చెప్పారు, ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కే శ్రీదేవి, వైస్ ప్రిన్సిపల్ రమాదేవి,(ఎన్ సీ సీ) ఇన్చార్జి బాలయ్య, అధ్యాపక బృందం, ట్రాఫిక్ కానిస్టేబుల్ అఖిల్, రాజు పాల్గొన్నారు.

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం కాపాడిన పెబ్బేరు పోలీసులు



**పెబ్బేరు.జనవరి07(మన వార్త ప్రతినిధి)** కుటుంబ కలహాలతో భార్యాభర్తల గొడవతో మనస్థాపం చెంది ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేయగా పోలీసులు కాపాడిన ఘటన బుధవారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో చోటుచేసుకుంది. మండలంలోని రంగాపురం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ఆంజనేయులు తన భార్యతో గొడవ పడగా ఆమె రెండు రోజుల క్రితం తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది. భార్య తనను విడిచి వెళ్ళిపోయిందన్న మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుంటున్నానని ఆంజనేయులు భార్యకు వీడియో కాల్ చేసి నేను చనిపోతున్నానని చెప్పాడు. వెంటనే ఆమె డయల్-100కు సమాచారం ఇచ్చింది. దీంతో డయల్-100 సిబ్బంది వెంటనే ఈ విషయాన్ని పెబ్బేరు పోలీసులకు చేరవేశారు. వెంటనే 100సిబ్బంది కానిస్టేబుల్ రవీందర్ నాయక్, భాస్కర్, గ్రామంలోని తన ఇంటికి వెళ్లగా తాడు బిగించి, ఉరి వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చి అతని భార్యతో ఫోన్ లో మాట్లాడారు. ఏదైనా సమస్య పోలీస్ స్టేషన్ కు వచ్చి సమస్య తీర్చుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా పోలీసులను స్థానికులు,ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్.పిట్ట నాగేంద్రం అభినందించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన కార్యాచరణ చేపట్టాలి



**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 7 (మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఐడిఓసి లోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లా స్థాయి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు.నిఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారుల భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు లఘు చిత్రాలను రూపొందించి సినిమా థియేటర్లలో ప్రదర్శించాలన్నారు. అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిర్వహించే జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నియమాలపై జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.నిజాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాల్లో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలు, శిక్షణా కార్యక్రమాలు, వాహనదారులకు అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రత్యేక ప్రచారం చేపట్టాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఉన్న గుంతలను వెంటనే గుర్తించి పూడ్చేందుకు తగిన చర్యలు చేపట్టాలని తెలిపారు.రహదారులపై గుంతలను పూడ్చే బాధ్యత సంబంధిత ప్రతి శాఖకూ ఉందని అన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్లను గుర్తించి వాటి నివారణకు అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని, ఇందుకు అనుగుణంగా బ్లాక్ స్పాట్ల మ్యాప్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.కొత్తగూడెం పట్టణంలో రైల్వే స్టేషన్ పరిసరాలు లక్ష్మీదేవిపల్లి మోర్ సూపర్ మార్కెట్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే కొత్తగూడెం పట్టణంలోని ఫుట్‌పాత్‌ల వెంట ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న చిరు వ్యాపారులను అనువైన ఇతర ప్రాంతాలకు తరలించేందుకు తగిన స్థలాన్ని గుర్తించాలని అన్నారు. భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని ట్రాఫిక్ సిగ్నల్ లైట్లను మరమ్మత్తులు చేసి సక్రమంగా పనిచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.నిరోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు పోలీస్, ఆర్ అండ్ బీ, వైద్య శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుని చట్ట ప్రకారం జైలు శిక్షలు విధించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో అవసరమైన భద్రతా చర్యలు అమలు చేయాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా పోలీస్ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు నిర్వహించిన

### బెజ్జంకి ఎస్సై సౌజన్య

**సిద్దిపేట జిల్లా,జనవరి 7,( మన వార్త ప్రతినిధి)**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దాచారం




గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బెజ్జంకి ఎస్సై సౌజన్య సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.అనంతరం బెజ్జంకీ ఎస్సై సౌజన్య మాట్లాడుతూ సైబర్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి,అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోకూడదని, అలాగే బ్యాంక్ వివరాలు, ఓటీపీ,లు ఎవరికీ చెప్పకూడదని, ఎవరైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు లేక cybercrime. gov. In ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,బెజ్జంకి పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్వాల్ బీజేపీ నాయకుల వ్యాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్

**-ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై విమర్శలు సహించబోం బిఆర్ఎస్ నేతలు...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జనవరి 7 మన వార్త:**అల్వాల్ బీజేపీ నాయకులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ అల్వాల్ బిఆర్ఎస్ నాయకులు



సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుల వ్యాఖ్యలు వాస్తవ రహితమని, రాజకీయ లబ్ధి కోసం కావాలనే చేస్తున్న విమర్శలుగా అభివర్ణించారు.నివిలేకరుల సమావేశంలో మాట్లాడిన అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రం నుంచి నిధుల సమీకరణలో మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృషి ఎనలేనిదని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు.నినియోజకవర్గ సమస్యలపై విక్రమార్కుడిలా పోరాటంనిమల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విక్రమార్కుడిలా పోరాడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ముఖ్యంగా రైల్వే వలయంలోని సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి ఆర్‌యూబీ రైల్వే అండర్ బ్రిడ్జ్ కోసం నిధులు సమీకరించారని గుర్తు చేశారు.నికేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత ఎమ్మెల్యేకు దక్కుతుందని, అలాంటి నాయకుడిపై బీజేపీ నేతలు అవగాహన లేకుండా విమర్శలు చేయడం సరికాదని మండిపడ్డారు.నిడిబేట్‌కు సిద్ధం బీజేపీకి బహిరంగ సవాల్నిబీజేపీ నాయకులు నిజాలు తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడడం తగదని హెచ్చరించారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై ఏవైనా సందేహాలు ఉంటే బహిరంగ డిబేట్‌కు సిద్ధమని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడితే దేనికైనా సిద్ధమని బీజేపీ నాయకులకు సవాల్ విసిరారు.అభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలునిమల్కాజిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీజేపీ నాయకులు అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని బిఆర్ఎస్ నేతలు ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.నిపెద్ద సంఖ్యలో పాల్గొన్న బిఆర్ఎస్ నేతలునిఈ మీడియా సమావేశంలో అల్వాల్ బిఆర్ఎస్ నాయకులునిఅనిల్ కిషోర్ గౌడ్, డోలి రమేష్, శ్రీధర్ గౌడ్, ఢిల్లీ పరమేష్, నార్ల సురేష్, శోభన్ బాబు, శరణ్ గిరి, జావేద్, సాజిద్, యాదగిరి, మహేష్ చెలిమెల, సరిత రమేష్, శ్రీదేవితో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ భవాని బాలకృష్ణ ఆధ్వర్యంలో అన్నప్రాసన,శ్రీమంతం కార్యక్రమం



**సిద్దిపేట జిల్లా, జనవరి 7, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల కేంద్రంలోని పాములపర్తి అంగన్వాడీ సెంటర్ - 2 లో బుధవారం గ్రామ సర్పంచ్ భవాని, బాలకృష్ణ ,అంగన్వాడీ టీచర్ సుగుణ,ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు అన్నప్రాసన అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జుట్టు సుధాకర్ ,వార్డు సభ్యులు , అంగన్వాడీ టీచర్లు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ నరహరి కుటుంబానికి ఆర్థిక సహాయం...



**సిద్దిపేట జిల్లా, జనవరి 7, మన వార్త ప్రతినిధి** రోడ్డు ప్రమాదంలో మరణించిన హెడ్ కానిస్టేబుల్ నరహరి, కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచిన ఉమ్మడి మెదక్ జిల్లా 1995 బ్యాచ్ పోలీస్ అధికారులు సిబ్బంది.ని1995 కానిస్టేబుల్ బ్యాచ్ కి చెందిన హెడ్ కానిస్టేబుల్ నరహరి, సిద్దిపేట జిల్లా చేర్యాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తుండగా విధినిర్వహణలో భాగంగా సిద్దిపేట నుండి చేర్యాల వెళుతుండగా గత 15 రోజుల క్రితం గుర్జ కుంట సమీపంలో కుక్క అడ్డమురాగా రోడ్డు ప్రమాదం జరిగి అపస్మారక స్థితిలోకి వెళ్లి సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరమపదించారు. 1995 ఉమ్మడి జిల్లా పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ కలసి నరహరి కుటుంబానికి అండగా నిలవాలని నిర్ణయించుకొని అందరూ కలిసి జమ చేసిన డబ్బులు లక్ష రూపాయలు బుధవారం నరహరి దశదినకర్మ సందర్భంగా బ్యాచ్ మెంట్ మిత్రులు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చి 50,000/- రూపాయలు నరహరి భార్యకు, 50,000/- నరహరి తల్లికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ భాస్కర్, హెడ్ కానిస్టేబుళ్లు భాస్కర్ రెడ్డి, అనిల్, బ్యాచ్ మెంట్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు అండగా ఉండి ఆర్థిక సహాయం చేస్తున్న బి.ఆర్. ఎస్.మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి



**కల్వకుర్తి.జనవరి 8 మన వార్తా ప్రతినిధి.** కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండల కేంద్రానికి చెందిన మిరియాల లింగం అనారోగ్యంతో మంగళవారం మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయంతెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కానుగుల జోగయ్య కన్యాకుమారి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మృతుని భార్య ఊర్మిళ కు 5000 రూపాయలను ఆర్థిక సహాయంగా కుటుంబ సభ్యులకుఅందజేయడంజరిగింది.కుటుంబ సభ్యులు అధైర్య పడకుండా ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీ లింగం యువ నాయకులు మధిరం మల్లేష్,తుంగ శ్రీను, రామకృష్ణ. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్.ఈ.డి.ఐమాక్స్.లైట్లకు 1,50,000 రూపాయల సహాయం చేసిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




**కల్వకుర్తి. జనవరి.08 మన వార్త ప్రతినిధి.** మాడ్గుల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మాడ్గుల గ్రామ సర్పంచ్ ఎస్.ఎం.టి. ముందేంటి రజిత దేవయ్య గౌడ్ మరియు మాడ్గుల ఉపసర్పంచ్ సూదిని శరత్ రెడ్డి కు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.గ్రామపంచాయతీలో ఎల్.ఈ.డి. లైట్స్ మరియు ఐమాక్స్ లైట్స్ ఏర్పాటు చేయుటకు1,50,000 రూపాయలు చెక్కును మాడ్గుల ఐక్యత ఫౌండేషన్ ఇంచార్జి సూదిని జైపాల్ రెడ్డి దార మాడ్గుల సర్పంచ్ కి చెక్కు ను అందించారు.ఈ సమావేశంలో మాడ్గుల మాజీ సర్పంచ్ సూదిని కొండల్ రెడ్డి. మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్, మాజీ ఎం.పీ.పీ. అన్నేపాక జంగయ్య, అమనగల్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లె జంగయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు సూదిని కోదండ వెంకట్ రెడ్డి. వార్డ్ మెంబెర్స్ మిద్దె రాములు, పర్వతాలు, పులికంటి సైదులు మరియు గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ అభిమానుల పాలుగోన్నారు.

## దారిమూసేసిన వెంచర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించిన డీ పీ ఓ...



**నార్సింగి జనవరి 7 (మన వార్త ప్రతినిధి)** రైతులకు సరైన దారి ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న వెంచర్ నిర్వాహకుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డీపీఓ యాదయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శంఖాపూర్ లో ఇటీవల రైతులు తమ వ్యవసాయ భూములకు పోనివ్వకుండా శ్రీకర హౌసింగ్ ప్రాజెక్ట్ లిమిటెడ్ ఏర్పాటు చేసిన వెంచర్ లో అడ్డుగోడలు, గేటు ఏర్పాటు చేశారని, తమకు తగిన న్యాయం చేయాలని డీపీఓ కు వినతి పత్రం అందజేశారు. సమస్య పరిష్కారం కాకపోవడం తో రైతులు రోడ్డు పై బైఠాయించి నిరసన తెలిపారు. స్థానిక తహసీల్దార్ గ్రేస్ బాయి, ఎస్ఐ బీమరి సృజన వెంచర్ నిర్వాహకులతో మాట్లాడి రైతులకు ఇబ్బందులు కలగకుండా గేటు తాళం చెవులు రైతులకు అందజేసి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. ఇది జరిగి వారం దాటినా రైతులకు శాశ్వత పరిష్కారం లభించక పోవడం తో స్థానిక విలేఖరులు డీపీఓ యాదయ్య ను సమస్య గురించి ప్రశ్నించారు. వెంచర్ కు సంబంధించిన పత్రాలను పరిశీలించిన డీపీఓ ఆ వెంచర్ పై డీటీసీపీఓ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఓపెన్ వెంచర్ గా అనుమతులు పొందారని, దానికి విరుద్ధంగా అడ్డుగోడలు, గేటు అక్రమంగా ఏర్పాటు చేశారని వాటిని వెంటనే తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని డీ.పీ.ఓ యాదయ్య, నార్సింగి ఎంపీడీఓ వంగా ప్రీతీ రెడ్డి, శంఖాపూర్ పంచాయతీ కార్యదర్శి మౌనిక లకు ఆదేశించారు. డీపీఓ ఆదేశాలపై అధికారులు వెంటనే స్పందించి అనుమతులకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన గోడలు, గేటు రెండు రోజులలో తొలగించించాలని లేకపోతే పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీసును వెంచర్ గేటు పై అంటించారు. మండలంలో ఏమైనా సరైన అనుమతులు లేకుండా వెంచర్లు నిర్వహించినా, పంచాయతీ కి సంబంధించిన సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని పరిష్కారానికి తగిన చర్యలు తీసుంటానని డీపీఓ యాదయ్య అన్నారు.

## ముస్తాబాద్ లో మెగా ఉచిత వైద్య శిబిరం

**-హరైన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.నిలి ఆరోగ్యంగా ఉంటేనే మెరుగైన ఫలితాలు సాధిస్తారు...**

**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్, జనవరి 7 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిధిలోని జెడ్ పి హెచ్ఎస్



పాఠశాలలో ముస్తాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో, శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ వారి సౌజన్యంతో విద్యార్థినీ విద్యార్థులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ వైద్య శిబిరానికి విద్యార్థుల నుండి విశేష స్పందన లభించగా, పెద్ద సంఖ్యలో విద్యార్థులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు విద్యార్థులకు ఆరోగ్య సమస్యలపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా బ్లడ్ సమస్యలు, కంటి సమస్యలు ఎక్కువగా ఉండటాన్ని గమనించి, సాధారణ వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. అలాగే ఉచితంగా మందులు కూడా పంపిణీ చేశారు.అనంతరం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో మంచి ఫలితాలు సాధించగలరని తెలిపారు చిన్న వయస్సులోనే ఆరోగ్యంపై శ్రద్ధ వహించడం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం ఎంతో అవసరమని సూచించారు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని క్రమశిక్షణతో కష్టపడి చదివితేనే జీవితంలో విజయాలు సాధ్యమవుతాయని, చదువుతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ అలవర్చుకోవాలని హితవు పలికారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా మోసాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు ఏఐ ఆధారిత వీడియో మెసేజ్‌ల ద్వారా కూడా మోసం చేస్తున్నారని తెలిపారు. అపరిచిత వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకోవద్దని హితవు పలికారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీస్ అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. సైబర్ నేరాలకు మోసపోయిన వెంటనే సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని, గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే మోసపోయిన డబ్బు ఎక్కువ శాతం తిరిగి వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసిన శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ యాజమాన్యం, పాల్గొన్న వైద్య నిపుణులు, సిబ్బంది, సురభి వైద్య విజ్ఞాన సంస్థ సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఐ మొగిలి, ఎంఈఓ రాజిరెడ్డి, ఎస్ఐ గణేష్, డాక్టర్లు చంద్రశేఖర్ రావు, శ్రీకాంత్, అనురాధ, స్రవంతి, సురభి వైద్య విజ్ఞాన సంస్థ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్వాయిపల్లి గ్రామంలో జెనిగల మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఐదవ సారి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**కల్వకుర్తి.జనవరి.01.మన వార్తా ప్రతినిధి** కడ్తాల్ మండల కేంద్రంలోని ఎక్వాయిపల్లి గ్రామంలో ఐదు సంవత్సరాలుగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఐదవ సంవత్సరంలో జెనిగల మహేష్ యాదవ్ సంక్రాంతి పండుగ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వయిచడం జరుగుతుంది. మొదటిబహుమతి10000వేల రూపాయలు మరియు ద్వితీయ బహుమతి ప్రైజ్ మనీ5000 వేల రూపాయలను స్పాన్సర్ జెనిగల మహేష్ యాదవ్ ఇవ్వడం జరుగుతుంది.ఈ సందర్భంగా జెనిగల మహేష్ యాదవ్ కి ఎక్వాయిపల్లి గ్రామ యువకుల తరఫున కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఎక్వాయిపల్లి గ్రామ యువత మాట్లాడుతూ సంక్రాంతి పండుగసందర్భంగావరుసగా ఐదు సంవత్సరాల నుండి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని గత మూడు సంవత్సరాలుగా యువ నాయకుడు జెనిగల మహేష్ యాదవ్ యువతను ప్రోత్సహిస్తూ క్రికెట్ టోర్నమెంట్ పెట్టడం దానికి మొదటి బహుమతిగా పదివేలరూపాయలను రెండో బహుమతిగా 5000 రూపాయలను ఇస్తున్నారని యువత చెడు దారుల్లో వెళ్లకుండా మత్తుపానీయాలకు బానిస కాకుండా క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో క్రికెట్ టోర్నమెంట్ పెట్టడం ఎంతో గొప్ప విషయమని ఆయనకు ఎక్వాయిపల్లి గ్రామ యువత తరఫునప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## మేకల,గొర్ల కాపర్లను రాష్ట్రప్రభుత్వం ఆదుకోవాలి

**–రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్...**

**కల్వకుర్తి. జనవరి 07. మన వార్త ప్రతినిధి** తలకొండపల్లి మండలంలోనికులవృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న మేకల,గొర్ల కాపరులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ అన్నారు.తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ బుధవారం ప్రారంభించారు.గ్రామంలో మేకలు,గొర్ల పెంపకందారులకు నట్టల నివారణ మందులు ఉచితంగా పంపిణీ చేసారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూకులవృత్తిని నమ్ముకొని జీవనం సాగిస్తున్న మేకల,గొర్ల కాపరులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వారన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం యాదవ్‌లకు గొర్రెలను సబ్సిడీ కింద ఇచ్చి కులవృత్తిని ప్రోత్సాహం అందించిందని ప్రస్తుతం ప్రభుత్వం కూడా కుల వృత్తులను ప్రోత్సాహం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కటికెల యాదయ్య,నాయకులు యాదవ సంఘం పెద్దలు వట్టెల అంజయ్య,కటికెల చెన్నయ్య,వట్టెల మల్లయ్య,వట్టెల సురేష్,మదూ,శేఖర్ శ్యామ్,అరవింద్,ధీరేష్,శ్రీకాంత్ మరియు యువకులు,గోర్ల,మేకల పెంపకదారులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



## నూతన సంవత్సరం జనసేన క్యాలెండర్ ల పంపిణీ



**కొడిమ్యాల:జనవరి 07 మన వార్త ప్రతినిధి** కొడిమ్యాల గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన పార్టీ నూతన సంవత్సర జనసేన కేలండర్లని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసైనికులు మాట్లాడుతూ కొండగట్టు పుణ్యక్షేత్రానికి 35.19 లక్షలను టిటిడి తరఫున భక్తుల సౌకర్యం గదుల నిర్మాణానికి ఇప్పించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు,ఈ క్యాలెండర్ యొక్క ముఖ్య ఉద్దేశం కూటమి ప్రభుత్వం గెలిచినప్పటి నుండి ఏపీలో పవన్ కళ్యాణ్ గారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు క్యాలెండర్లో కనిపిస్తున్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేస్తే వస్తాయి . వీటిని జనసైనికులు అర్థం చేసుకుని జనాలలో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం వల్ల భవిష్యత్తులో మన తెలంగాణలో జనసేన పార్టీ అధికారం రావడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో జనసైనికులు కాయిత రమేష్ , ఐట్ల రమేష్ , కొండూరు అరుణ్ , దీకొండ సంతోష్ , గుర్రం హరీష్ , బత్తిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.!

## ఉన్నది 11 మంది హాజరైంది ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే...

**చిన్న శంకరంపేట జనవరి 7 ( మన వార్త ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 11 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నప్పటికీ బుధవారం ప్రార్థన సమయంలో ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే కనిపించారు, ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సమయపాలన పాటించే విధంగా హాజరు కఠిన తరం చేసేందుకు ప్రభుత్వం ఫేస్ రికగ్నిషన్ సిస్టం తీసుకువచ్చిన ఉపాధ్యాయులు మాత్రం ఇక్కడ సమయపాలన పాటించడం లేదు. మిర్జాపల్లి జడ్పీ పాఠశాలలో ప్రార్థన సమయంలో ఉపాధ్యాయులు వెంకట రమణారావు, మంగా, సమీరా, ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ప్రార్థనలో పాల్గొనగా మరో ఉపాధ్యాయుల శ్రీనివాస్ తాను పాఠశాల ఆఫీస్ లో పనిచేసుకుంటున్నానని చెప్పగా మరో ఉపాధ్యాయుడు ప్రార్థన ముగిసిన తర్వాత వచ్చారు మరో నలుగురు ఉపాధ్యాయులు ప్రార్థన సమయం ముగిసిన తర్వాత అరగంట ఆలస్యంగా పాఠశాలకు వచ్చారు తాము వచ్చే రైలు లేటు కావడంతో ఆలస్యంగా వచ్చినట్లు తెలిపారు, తాము లేటుగా వస్తే సగంరోజు సి ఎల్ వేసుకుంటామని చెప్పుకొచ్చారు ఇన్చార్జి ఎంఈఓ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుష్పవేని తాను పనిమీద రామయంపేట వెళ్లాలని చెప్పారు, ఉపాధ్యాయులు ఆలస్యంగా వస్తే సి ఎల్ వేస్తున్నట్లు తెలిపారు.



## మార్కెట్లో దొరికిన ఫోనును బాధితురాలికి అప్పగించిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్



**గజ్వేల్ జనవరి 07 మన వార్త ప్రతినిధి** నాగమణి అనే మహిళ తన సెల్ ఫోను ఈరోజు ఉదయం మార్కెట్లో పోగొట్టుకుంది దాని సమీపంలో విధులు నిర్వహిస్తున్న సాంబశివరావు, గజ్వేల్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ కింద పడిపోయిన ఫోనును గమనించి అందులో కాంటాక్ట్ నెంబర్ కు ఫోన్ చేసి ఫోన్ దొరికినదని తెలుపగానే సదరు మహిళా నాగమణి ఫోను తనదేనని రాగానే విచారణ చేసి ఫోను అప్పగించడం జరిగింది పోయిన పోను అప్పగించిన ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ సాంబశివరావుకు కృతజ్ఞతలు తెలిపింది.

## అగ్రహారం శ్రీ హనుమాన్ దేవాలయంలో పూజా సామాగ్రి అమ్మకానికి టెండర్ ప్రకటన


దేవాదాయ ధర్మాదాయశాఖ
శ్రీ హనుమాన్ దేవాలయము

**– ప్రకటనలో తెలిపిన అగ్రహారం ఆలయ కమిటీ....**

**వేములవాడ జనవరి 07 (మన వార్త)** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రసిద్ధ శ్రీ హనుమాన్ దేవాలయం అగ్రహారం పరిధిలో భక్తులకు అవసరమైన టెంకాయలు, దీక్ష సామాగ్రి, పూజా సామాగ్రి అమ్మకానికి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో టెండర్ ప్రకటన విడుదలైంది. 2026 సంవత్సరానికి సంబంధించి దేవాలయ ప్రాంగణంలో పూజా సామాగ్రి విక్రయ హక్కుల కోసం ఆసక్తి గల అర్హులైన వ్యక్తులు, వ్యాపారులు టెండర్‌లో పాల్గొనవచ్చని ఆలయ కమిటీ తెలిపింది. టెండర్‌కు సంబంధించిన దరఖాస్తులు దేవాలయ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, నిర్దిష్ట తేదీ లోగా పూర్తిస్థాయి వివరాలతో టెండర్ దాఖలు చేయాల్సిందిగా సూచించారు.టెండర్‌ను అత్యధిక ధర పలికినవారికి కేటాయించనున్నట్లు, తెలియజేశారు. ఆలయ నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని తెలిపారు. టెండర్ ఓపెనింగ్ తేదీ, సమయంవివరాలుఆలయకార్యాలయంలో తెలియజేయబడతాయని పేర్కొన్నారు.ఈఅవకాశాన్ని వినియోగించుకోవాలని ఆసక్తి గల వారు ఆలయ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## మద్యం సేవించి వాహనాన్నినడిపిన 07 గురికి 70,000/- వేల జరిమానా

**–డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన 08 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 40,000 రూపాయల జరిమానా....**

**–మొత్తం జరిమానా 1,10,000/- డబ్బులునిమద్యం సేవించి వాహనాలు నడపవద్దు...**

**–డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దు....**

**గజ్వేల్ జనవరి 07 మన వార్త ప్రతినిధి** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, మరియు ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 07 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా ఈరోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి స్వాతి గౌడ్, మేడమ్ గారి ముందు హాజరుపరచగా విచారణ చేసి (07) మందికి 70,000/- రూపాయల జరిమానా విధించారునిడ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన (09) మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున 40,000నిఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూనిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి, ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల వారికి ప్రమాదం మరియు రోడ్డుపై వెళ్లే ఇతర వాహనదారులకు కూడా ప్రమాదమని ప్రమాదాల నివారణ గురించి మాత్రమే డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టో పట్టుబడిన వారిని కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ గారు విచారణ జరిపి 10 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. పదివేల రూపాయలు కట్టడం వల్ల మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ప్రజల్లో వాహనదారుల్లో అవగాహన రావడం జరుగుతుందన్నారు.నిడ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని సూచించారు నడిపినచో ఒక్కొక్కరికి 5000/- రూపాయల జరిమానా విధించడం జరుగుతుందన్నారు.నిరోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ని యం. మురళిని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్



## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు....

**–కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే తెల్లం ఎంకట్రావ్...**

**వాజేడు జనవరి 7 మనవార్త** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో బద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం ఎంకట్రావ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ పార్టీలోకి చేర్చుకున్నారు.మండల కేంద్రంలోనీ మండల పరిషత్ కార్యలయంలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే తెల్లం ఎంకట్రావ్ పంపిణి చేశారు.అనంతరం పెద్దగొల్లగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఏదికలో ఎమ్మెల్యే తెల్లం ఎంకట్రావ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అనేక సంక్షేమ పధకాలు అమలు చేస్తుందని మహిళలకు ఫ్రీ బస్,ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి పధకాలు అమలు చేస్తున్నదని మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ బాబు రాజు, ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రంత్ బాబు 20 బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను మంది కాంగ్రెస్ పార్టీలోకి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన బొల్లె మహేష్ కళ్యాణి కూతురు పల్లవి ( 4 ) ఎమ్మెల్యే తెల్లం ఎంకట్రావ్ తో మాట్లాడుతూ పల్లవి కి గుండెకు రంధ్రం, గుండెకు పుట్టుకతోనే రక్త నాలలు లేకపోవడంతో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నామని ఆసుపత్రిలో 3 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయానీ మా దగ్గర వైద్యనికి డబ్బులు లేవని బాధతో తెలపడంతో ఎమ్మెల్యే స్పందిస్తూ హైదరాబాద్లోని నిమ్స్, నీలోఫర్ ఆసుపత్రి వైద్యం చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఎం.ఆర్.ఆర్, ఎం.హెచ్.ఆర్. క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే....



**రామాయంపేట జనవరి 7 ( మన వార్త ప్రతినిధి)** ఎం ఆర్ ఆర్, ఎం హెచ్ ఆర్ రామాయంపేట క్రికెట్ లీగ్ మ్యాచ్ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని, భవిష్యత్తులో క్రీడా పోటీలను ప్రోత్సహిస్తూ యువకులకు అండగా ఉంటామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అన్నారు రామాయంపేటలో ఎం ఆర్ ఆర్ ఎం హెచ్ ఆర్ రామాయంపేట క్రికెట్ మ్యాచ్ ను మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన క్రీడా మైదానంలో బ్యాటింగ్ చేస్తూ క్రీడాకారులలో మరింత ఉత్సాహాన్ని నింపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయంపేటలో క్రీడా మైదానం అభివృద్ధి కోసం పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని, ఈ నెల రోజులు రోడ్డు భద్రత మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని, మద్యం సేవించి వాహనాలను నడపకూడదని, వాహనాలను వ్యతిరేక మార్గంలో నడపకూడదని ఆయన తెలిపారు, క్రీడలను ప్రోత్సహిస్తూ యువకుల కోసం క్రీడా మైదానాలను అభివృద్ధి పరుస్తామని తెలిపారు. రామాయంపేట అభివృద్ధికి మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తామని అన్నారు, భవిష్యత్తులో క్రీడా పోటీలను ప్రోత్సహిస్తూ యువకులకు అండగా ఉంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాతారావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ జెడ్పిటిసి సరాఫ్ యాదగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, గజవాడ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

## షేర్ పల్లి లో రోడ్డు భద్రత పై అవగాహన కల్పించిన పోలీసులు...



**నార్సింగి జనవరి 7 ( మన వార్త ప్రతినిధి)** షేర్ పల్లి ఉన్నత పాఠశాలలోనిరోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా నార్సింగ్ సబ్ ఇన్స్పెక్టర్ సృజన విద్యార్థులకునిరోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పైన అవగాహన కల్పించారు,నిబైక్ పై ప్రయాణించినప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించడం జరిగింది నిఈ కార్యక్రమంలోనిపాఠశాల ప్రధానోపాధ్యాయులు నితిరుపతి నిఉపాధ్యాయులు జగన్నాథం,యాదగిరి లింగం,నిరాజు, వేణుగోపాల్నిశాంతి, విద్యార్థులునిపాల్గొనడం జరిగింది

## ప్రజల అవసరాల మేరకు సౌకర్యాల కల్పన

**–రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి...**

**మందమర్రి, జనవరి 07 (మన వార్త ప్రతినిధి):**జిల్లాలో ప్రజల అవసరాల మేరకు సౌకర్యాలు కల్పించి, జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం పట్టణంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బస్సుల కార్యచరణను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, ఆర్టిసి డిఎం లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, మందమర్రి ప్రాంత ప్రజల సౌకర్యార్థం పట్టణంలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్యచరణ ప్రారంభించడం జరిగిందని, బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ, మందమర్రి ప్రాంతంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ మంజూరు చేయడం జరిగిందని, 2, 3 నెలలలో ప్రారంభించి, సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. మందమర్రి నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, చెన్నూరు నుండి హైదరాబాద్ కు అన్ని గ్రామాలను అనుసంధానం చేస్తూ, 4 బస్సులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూరు నుండి కాటారం, కాళేశ్వరం వరకు ప్రజల సౌకర్యార్థం బస్సుల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొంది పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల సమయానికి ఇబ్బందులు లేకుండా బస్సుల రవాణాకు సహకరించాలని కోరారు. ఆర్థిక అభివృద్ధికి దాదాపు 20వేల కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణ సదుపాయాలు కల్పించి, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు కృషి

**–రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి...**

**మంచిర్యాల, జనవరి 07 (మన వార్త ప్రతినిధి):** విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని నిరామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో కాకా వెంకటస్వామి మెమోరియల్ చేపట్టిన టి 20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్ కు ఆయన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి హాజరై, పోటీలను ప్రారంభించారు. ముందుగా కాకా వెంకటస్వామి చిత్రపటానికి నివాళులు అర్పించి, అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి స్వయంగా క్రికెట్ ఆడి, క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, గత 2 సంవత్సరాల క్రితం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. 17న హైదరాబాద్ లోని జింనా మైదానంలో తుది పోటీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తితో పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు ఏకాగ్రత పెంపొందుతుందని తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేడియం ఏర్పాటుకు చర్యలు మతీసుకుంటున్నామని, జిల్లాలో స్టేడియం కప్ నిర్వహణకు కృషి చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రస్తుత సమయంలో ప్రజలలో శారీరక శ్రమ తగ్గిందని, తద్వారా అనారోగ్యాలకు గురవుతున్నారని, అంటు వ్యాధులను తట్టుకునే శక్తిని కోల్పోతున్నారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, రక్తపోటులకు గురై చిన్న పనులకు అలసిపోతున్నారన్నారు. ఆటలు, క్రీడలతో ప్రతి ఒక్కరు శారీరక దారుఢ్యం, మానస ఉల్లాసం పొందుతారని, ఆత్మస్థైర్యంహొపెంపొందుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలు, స్నేహభావం అలవాడతాయని, పనిలో ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చోక్కం రాజును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**ఎల్కతుర్తి జనవరి 07 మన వార్త ప్రతినిధి** ఎల్కతుర్తి చెందిన చోక్కం రాజు ఇటీవల కాలుజారి పడిపోవడంతో కాలు విరిగి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్ గోడిశాల అర్జున్ గౌడ్ పెరుగు మధు ఆంధ్రప్రభ జర్నలిస్టు జనగాని ప్రవీణ్ గౌడ్‌లు చోక్కం రాజును పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. అలాగే చికిత్సకు అవసరమయ్యే ఖర్చులను త్వరలో అందజేస్తామని భరోసా ఇచ్చారు. నిఈ సందర్భంగా శీలం అనిల్ కుమార్ మాట్లాడుతూ చోక్కం రాజు ఎల్కతుర్తి మండలంలోని ఓ పెట్రోల్ బంక్‌లో పని చేస్తున్న జీవిస్తున్నాడని పని ముగించుకుని వెళుతున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకున్నదని తెలిపారు. అతనికి తల్లిదండ్రులు భార్య పిల్లలు ఎవరు లేని పరిస్థితిలో ఒంటరిగా జీవిస్తున్నాడని, అందువల్ల మానవతా దృక్పథంతో సమాజంలోని దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని కోరారు. నిచోక్కం రాజుకు సహాయం చేయదలచిన వారు 8247363602(ఫోన్ పే) నంబర్ సంప్రదించి తమ వంతు సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు.




## దేశానికి వెన్నుముక్క రైతు



**–శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్...**

**–పొలం బాట పట్టిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు...**

**మందమర్రి, జనవరి 07 (మన వార్త ప్రతినిధి):**దేశానికి వెన్నుముక్క రైతు అని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల లోని యూకేజీ విద్యార్థులకు వ్యవసాయం గురించి తెలియజేయడానికి, వరి నాట్లు వేయడం, పంట కోతలు వంటివి నేర్చుకోవడానికి పొలాల్లోకి తీసుకొని వ్యవసాయం పట్ల అవగహన కార్యక్రమం విద్యార్థులకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వృత్తులన్నిటిలోకి ప్రపంచ ఆకలి తీర్చే వ్యవసాయం అనేది చాలా గొప్పదని, అలాంటి వ్యవసాయాన్ని నమ్ముకొని జీవిస్తున్న రైతులందరికీ ఎప్పటికీ ఋణపడి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకునివీరిని పాఠశాల యాజమాన్యం డైరెక్టర్ శ్రీవిద్య, చైర్మన్ మల్లంపల్లి శ్రీధర్, ఏజీఎం అరవింద్ రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు లు అభినందించారు. ఈ కార్యక్రమంలోనిపాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల. సునీత, తిరుమల ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు ఐహెప్సిబా, సునీతా, మంగ దేవి, లావణ్య, విద్యార్థులు తదితరులు నిపాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి




**–రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముది...**

**మంచిర్యాల, జనవరి 07 (మన వార్త ప్రతినిధి):**మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి ఇతర ఎన్నికల అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు – కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లతో ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాల ప్రకటన, నామినేషన్ కేంద్రాలు, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ చేపట్టాలని తెలిపారు. ఎన్నికల అధికారులకు విధుల కేటాయింపు, పోలింగ్ కేంద్రాలు, కౌంటింగ్ కేంద్రాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు ఇతర ప్రతి అంశంపై పర్యవేక్షించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రం పరిధిలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, ఫోటో ఓటరు జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల వివరాల ప్రకటన, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఓటరు జాబితాల ప్రకటనపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ జాబితాలో ఉండేలా పర్యవేక్షించాలని, ఒకే కుటుంబానికి చెందిన అర్హత గల ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి వచ్చే విధంగా చూడాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 117 మున్సిపాలిటీలు, 6 మున్సిపల్ కార్పొరేషన్లలో 2వ సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని 1 మున్సిపల్ కార్పొరేషన్, 4 మున్సిపాలిటీలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించి అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పోలింగ్ కేంద్రాల జాబితా, ఫోటో ఓటర్ జాబితాలను ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రం, పోలింగ్, కౌంటింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా జరిగేలా అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, మున్సిపల్ కమిషనర్లు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీ చేపట్టిన బెజ్జంకి ఎస్సై సౌజన్య



**బెజ్జంకి, డిసెంబర్ 7,( మన వార్త ప్రతినిధి )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండారం గ్రామానికి పోయే రహదారిపై బెజ్జంకి ఎస్సై సౌజన్య, తమ సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేసి వాహనాలకు సంబంధించిన సరైన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని,ప్రతి ఒక్క వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడుపు తప్పకుండా సీటు బెల్టు ధరించి వాహనాలు నడవాలని, మైనర్లకు వాహనాలు ఇచ్చి ఏదైనా ప్రమాదం సంభవించినట్లయితే వారి యొక్క తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,సూచించారు. అనంతరం వాహన తనిఖీల్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ వ్యక్తులు నిర్వహించడం జరిగింది. డ్రంక్ అండ్ డ్రైవ్లో పట్టుబడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సౌజన్య తెలిపారు. ఈ తనిఖీల్లో బెజ్జంకి పోలీసులు పాల్గొన్నారు.

## అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ

**–జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య...**

**మంచిర్యాల, జనవరి 07 (మన వార్త ప్రతినిధి):**అంధుల జీవితాలలో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్లా మాధ్యమిక విద్యాధికారి అంజయ్య, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ లతో కలిసి హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. తన చిన్నతనంలోనే చూపును కోల్పోయి 17 సంవత్సరాల వయసులోనే తాను చదివిన పాఠశాలలో ప్రొఫెసర్ గా నియమించబడ్డాడని తెలిపారు. అంధుల తేలికగా చదివి, రాయగలిగే లిపి తయారు చేయడం కోసం అహర్నిశలు కృషి చేశారని, చార్లెస్ బార్బియర్ తయారు చేసిన 12 చుక్కలను 6 చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో పేర్చుతూ అక్షరాలు, పదాలు, అంకెలు, సంగీత చిహ్నాలను రూపొందించాడని తెలిపారు. విప్లవత్మకమైన మార్పుతో 6 చుక్కలతో 250 గుర్తులు రూపొందించారని, ప్రపంచవ్యాప్తంగా బ్రెయిలీ లిపి కి గుర్తింపు వచ్చిందని తెలిపారు. దేశంలో బ్రెయిలీ గౌరవార్థం 2 రూపాయల నాణాన్ని అతని బొమ్మతో విడుదల చేసిందని, ప్రపంచవ్యాప్తంగా కొన్ని దేశాలు తమ దేశపు కరెన్సీపై లూయిస్ బ్రెయిలీ బొమ్మను ముద్రించి విడుదల కేసి గౌరవించాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లాలికి చదువు ఇంటికి వెలుగు..

**-అమ్మకు అక్షరమాల పై అవగాహన...**

**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):**అమ్మకు అక్షరమాల పై ఆర్పీలకు, ఓబీలకు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పాత మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం



అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, మెప్మా టిఎంసి మల్లీశ్వరి సిఆర్పిలు అరుణ, శోభరాణిలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణాల్లో అక్షరాస్యత పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరికి ఏ విధంగా చదివించాలి అనే అంశంపై విపులంగా వివరించారు. జ్ఞినం, వివేకం తెలుసుకోవాలని, నవసమాజ స్థాపనకు భాగస్వామ్యం కావాలని అన్నారు. మహిళలు చదువుకుంటేనే ప్రతి ఇల్లు చదువుకుంటుందన్నారు.నిఅక్షరాస్యత, ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితంలో అత్యనత కీలకమైనవి, ఇవి ఉంటేనే నేటి ఆధునిక సమాజంలో మనిషి మనుగడ సుఖంగా సాగుతుందన్నారు. వివిధ కారణాల వల్ల 15 సంవత్సరాలు, ఆ పైబడిన చదువుకొని వయోజనులందరూ ఈ కార్యక్రమం ద్వారా అక్షరాస్యతతో పాటు, కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకుంటారన్నారు. చదువు నేర్చుకున్న వారికి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందన్నారు. తద్వారా పై చదువుకు కొనసాగించవచ్చన్నారు. వయస్సు దాటిపోయింది ఇప్పుడు చదువు వస్తుందా, ఇప్పుడు అవసరమా అని అనుకొనే వయోజనులలో ఏ వయసులోనైనా చదువు వస్తుందన్నారు. ఇది మనమే వారికి చెప్పే విధానంలోనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎల్.అర్పిలు జ్యోతి, మంజుల, అర్పిలు, ఓబీలు పలువురు పాల్గొన్నారు.

# ఆలయఫౌండేషన్ మార్గదర్శకునికి శుభాకాంక్షలు..



**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):**ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు పరికిపండ్ల నరహరి ఐఏఎస్ ను నిఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ భోపాల్ లో తన నివాసంలో కలిసి ఆంగ్ల నూతన సంవత్సర సందర్బంగా శుభాకాంక్షలు తెలిపారు.నిఈ సందర్భంగా నరహరి ఐఏఎస్ మాట్లాడుతూ ప్రతి పేదవాడి కి మనం పెద్దన్న లాగా పనిచెయ్యాలని కోరారు. అప్పుడే మన సాకారం నెరవేరుతుందని సూచించారు. మీరు చేస్తున్న సేవలో పాలుపంచుకోవడం, మీ సూచనల మేరకు ప్రజలు సేవ చేయడం ఆనందంగా ఉందని గునసాగర్ అన్నారు.దానికి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సంతోషం వ్యక్తం చేశారు.

## సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి ముందే కబ్జా స్థలాలు కళాశాలకు అప్పగించాలి

**-సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం...**

**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణలోని కేంద్ర బిందువుగా ఉన్న ఆదర్శ కళాశాల మైదానంకి కేంద్ర నిధులు 6 కోట్లు మంజూరు చేసినందుకు కేంద్రమంత్రి



బండి సంజయ్ కుమార్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామనినిసామాజిక కార్యకర్త గట్టు సాయిరాం అన్నారు.నికానీ ఈ కళాశాల పైదానన్ని కొంతమంది కబ్జాదారులు కబ్జా చేసినారు.కావున వెంటనే కబ్జా స్థలాలను గుర్తించి ప్రభుత్వ బోర్డులను ఏర్పాటు చేసి ఆ స్థలాలను ప్రభుత్వ కళాశాలకు అప్పగించిన తర్వాత మాత్రమే ఈ యొక్క ట్రాక్ నీ నిర్మించాలని కోరారు. గతంలో కబ్జా స్థలాల గురించి అనేక అక్రమ కేసులకు, లాటి దెబ్బలకు సహితం భయపడకుండా అనేక ఉద్యమాలు చేశాము కావున కేంద్ర బిందువుగా ఉన్నటువంటి కళాశాల మైదానంలో ఆడపడుచులు బతుకమ్మ పండుగ చేసుకోవడానికి అలాగే చిన్న పిల్లలు ఆటలు ఆడుకోవడానికి మరియు వాకర్స్ కి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ ట్రాక్ విషయంలో జమ్మికుంట ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరికి సౌకర్యంగా ఉండే విధంగా ఉంటేనే ఈ యొక్క ట్రాక్ నిర్మాణం జరగాలని,సింథటిక్ ట్రాక్ నిర్మాణానికి ముందే కబ్జా గురైన కళాశాల స్థలాన్ని కళాశాలకు అప్పగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొత్త గణపతి రెడ్డి , సందీప్, నవీన్ , నిరూప్, అనిల్, అఖిరానందన్ , శ్రీకాంత్, సురేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మన వార్త పత్రిక క్యాలండర్ మంత్రి ఆవిష్కరణ..




**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):**మన వార్త దినపత్రిక క్యాలండర్ ను కేంద్ర సహాయ మంత్రి ఆవిష్కరించారు. మన వార్త దినపత్రిక కు సంబంధించిన నూతనసంవత్సర 2026 క్యాలండర్ ను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా జమ్మికుంట లో ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు వారధిగా పనిచేసేది పత్రిక అని అన్నారు.సమాజంలో వార్త సమాచారాన్ని ప్రజలకు ఉన్నది ఉన్నట్లు గా అందిస్తూ,నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ అనతికాలంలోనే విస్తృత ప్రాచుర్యం పొందిన మన వార్త దినపత్రికకు వారి యాజమాన్యానికి సిబ్బందికి శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు.రానున్న రోజుల్లో క్షేత్ర స్థాయిలో మరింతగా ప్రజల సమస్యలను ప్రభుత్వ ప్రజాప్రతినిధులకు తెలియజేసి పరిష్కార దిశగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమములో పత్రిక యాజమాన్యం సీ ఈ ఓ ఎడిటర్ భూపతి సంతోష్,డైరెక్టర్ యెబుషి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాకు గురి అయిన కళాశాల స్థలాన్ని కాపాడాలి..

**-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కి వినతి...**

**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు చెందిన స్థలాన్ని కొంతమంది కబ్జా చేశారని, వారి నుండి కబ్జాకు గురైన స్థలాన్ని తిరిగి కళాశాలకు చెందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ



సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు కళాశాల పూర్వ విద్యార్థి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీపీడీసీ మెంబర్ టంగుటూరి రాజకుమార్ కోరారు. బుధవారం పట్టణంలోని డిగ్రీ కళాశాల లో మంత్రి సంజయ్ కుమార్ కు ఆయన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడారు. 1997 నుండి 2000 సంవత్సరం వరకు కళాశాల భూకబ్జాపై అనేక ఆందోళన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. 2001 నుండి 2002 వరకు తెలంగాణ సాధన విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షుడిగా 30 రోజులు కళాశాల ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. మూడు రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టినట్లు తెలిపారు. 2002 మార్చి 19న అలంపూర్ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి అసెంబ్లీలో చర్చకు తీసుకురాగా, అప్పటి ప్రతిపక్ష నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇట్టి విషయంపై చర్చకు పట్టు పట్టగా ,అప్పటి జిల్లా కలెక్టర్ సుమిత ధాబా కు ఆదేశాలు జారీ చేశారు. కళాశాల భూకబ్జాపై ప్రత్యేక విచారణ అధికారిగా డిఆర్ఓ అజీమ్ ను నియమించడం జరిగిందన్నారు. విచారణ జరిపి కళాశాల స్థలం కబ్జా అయినది నిజమేనని, దానికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రిపోర్టు తయారు చేసి, రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని తెలిపారు. కళాశాల స్థలంలో 24 ఇండ్లు అక్రమంగా నిర్మించా రని ,దీనిపై ల్యాండ్ అండ్ రెవెన్యూ అథారిటీ కమిషనర్ 2023 నవంబర్ 7 న జీవో నెంబర్ 1115 రాష్ట్ర ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. 23 సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు ఆ జీవోను అమలు చేయలేదని, పైగా 16 ప్లాట్లు అన్యాక్రాంతం అన్యక్రాంతం కావడం జరిగిందన్నారు. 24 గృహాలకు ప్రభుత్వం నిర్ణయించిన రేటు చెల్లించలేదన్నారు. కబ్జా చేసి నిర్మించుకున్న ప్లాట్లకు రాత్రికి రాత్రే రోడ్డు నిర్మాణం చేశారని ఆయన ఆరోపించారు. కబ్జాకు గురైన స్థలాన్ని రక్షించడం కోసం తగు విచారణ నిమిత్తము ఉన్నతాధికారులను ఆదేశించాలని ఆయన కోరారు. 6 కోట్ల 50 లక్షల రూపాయలను సింథటిక్ ట్రాక్ నిర్మాణం కోసం మీరు మంజూరు చేయడం పట్ల పట్టణ ప్రజలు హర్షిస్తున్నారని, సింథటిక్ ట్రాక్ ను కళాశాల పరిధిలోకి తీసుకువచ్చే విధంగా అనుమతులు ఇప్పించగలరని ఆయన కోరారు. స్పందించిన మంత్రి బండి సంజయ్ కుమార్ కబ్జాలకు మొదట నుండి నేను వ్యతిరేకమని, ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏ బూసి శ్రీనివాస్, బీసీ విద్యార్థి విభాగం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆవుల తిరుపతి, బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు ముద్రగడ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగించండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం..

**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):**హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలను బీజేపీకి అప్పగిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో, ఆయా మున్సిపాలిటీలల్లో బీజేపీ అధికారంలో లేకపోయినప్పటికీ.. కేంద్రం నుండి ప్రత్యేకంగా నిధులు తీసుకొచ్చి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు. అతి త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమ్రుత్ పథకంలో చేర్చి కరీంనగర్ తరహాలో ఆధునీకరించబోతున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జమ్మికుంట డిగ్రీ అండ్ పీజీ కాలేజీ స్థలంలో సింథటిక్ స్టేడియం నిర్మాణానికి రూ.6.5 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్థానిక ఆర్డీవో, తహిసిల్దార్ తో కలిసి కాలేజీ స్థలాన్ని పరిశీలించారు.సింథటిక్ స్టేడియం



నిర్మాణానికి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై కళాశాల ప్రిన్సిపల్, సిబ్బందితో సమావేశమయ్యారు. వారి సూచనలను తీసుకున్నారు. కాలేజీలోని కొంత స్థలం కబ్జాకు గురైందని, ఆ స్థలాన్ని తిరిగి కాలేజీకి అప్పగించాలని కోరారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, స్థానిక నేతలు ఆకుల రాజేందర్, రాజు తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడారు.జమ్మికుంటలో స్టేడియం నిర్మించాలని గతంలో అనేక ప్రతిపాదనలు వచ్చాయి. వీటిని కేంద్ర మంత్రి మన్సుక్ మాండవీయను కలిసి ఆ ప్రతిపాదనలు అందజేశాము. రూ.6.50 కోట్లు మంజూరు చేశారు. అవసరమైతే మరిన్ని నిధులు తెచ్చి స్టేడియం నిర్మిస్తాం. మోదీ ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేసింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మాదిరిగా మోదీ ప్రభుత్వం కాగితాలకే పరిమితం కాదని అన్నారు. వెంటనే టెండర్ ప్రాసెస్ స్టార్ట్ చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు.అట్లాగే కాలేజీకి సంబంధించి కొంత స్థలాన్ని కబ్జా చేశారని ఫిర్యాదులు వచ్చాయి. కబ్జాలకు నేను పూర్తి వ్యతిరేకం. ప్రభుత్వ, ప్రైవేట్ వ్యక్తుల స్థలాల జోలికి వస్తే ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు. గతంలో కరీంనగర్ లో ఇలాగే కొందరు చేస్తే పోలీసులు ఏ విధంగా వ్యవహరించారో మీకు తెలుసు. జమ్మికుంటలోనూ కబ్జాలపై చర్యలు తప్పవు. ప్రభుత్వ కాలేజీ స్థలాన్ని కాపాడతా. నిహుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో ఛైర్మన్ బీజేపీ కాదు. రాష్ట్రంలో అధికారంలో లేము.అయినా కేంద్ర మంత్రిగా జమ్మికుంటతోపాటు హుజూరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నా అని చెప్పారు.ఇటీవల జమ్మికుంటతోపాటు హుజూరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రులకు రూ.3 కోట్ల విలువైన మెడికల్ ఎక్విప్ మెంట్స్ ను అందజేసినం. వీటితోపాటు నియోజకవర్గంలో అనేక కుల సంఘాలకు, గుడి కోసం, బడి కోసం నిధులిచ్చాం. ఈజీఎస్ పేరుతో అనేక అభివృద్ధి పనులు చేపట్టినం. జమ్మికుంట పేరుకే మున్సిపాలిటీ కానీ అభివృద్ధి లేదు. వర్షాలొస్తే మునిగిపోయే కాలనీలు చాలా ఉన్నాయన్నారు. అభివృద్ధికి సహకరించే వారు లేరు. ప్రతిపాదనలు పంపే వారు కూడా లేని పరిస్థితి. అందుకే కోరుతున్నా జమ్మికుంట మున్సిపాలిటీని బీజేపీకి అప్పగించండి అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా అని చెప్పారు.నిమీవల్లే నేను ఎంపీగా గెలిచినా, మోదీ నన్ను కేంద్ర మంత్రిని చేశారు. ఈ పదవి ద్వారా కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నా. కరీంనగర్ తరహాలో జమ్మికుంట రైల్వే స్టేషన్ ను అమృత్ పథకంలో చేర్చి ఎయిర్ పోర్టు తరహాలో తీర్చిదిద్దుతా అని హామీ ఇచ్చారు.జమ్మికుంట మున్సిపాలిటీని బీజేపీకి అప్పగిస్తే నాయిని చెరువును పర్యాటక ప్రాంతంగా మారుస్తా, బోటింగ్, పార్క్ సౌకర్యం కల్పించడంతోపాటు అహ్లాదకరంగా తీర్చిదిద్దుతా అని చెప్పారు.ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి,ఎవరికి మున్సిపాలిటీని అప్పగిస్తే అభివృద్ధి చేస్తారో కేంద్రం నుండి నిధులు ఎవరు తీసుకొస్తారో ఆలోచించాలి. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నయాపైసా లేదు. ఇప్పటి వరకు పైసా ఇయ్యలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లేసి గెలిపిస్తే ఒరిగేదేమీ ఉండదన్నారు.నికిరాయిదారుల కుటుంబాల్లో ఎవరైనా చనిపోతే యజమానులు వాళ్లను ఇంట్లోకి రానివ్వడం లేదు. దీంతో వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్, ఆర్డీవోతో మాట్లాడతా. వాళ్లు స్థలం ఇస్తే ఎంపీ నిధులతో భవన సముదాయాన్ని నిర్మించి బాధిత కుటుంబాలను ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమేష్ బాబు,తహసిల్దార్ వెంకట్ రెడ్డి,ఏసిపి మాధవి,నిజిల్లా అధ్యక్షుడు కృష్ణా రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు,ఆకుల రాజేందర్, కళాశాల ప్రిన్సిపల్,సిబ్బంది,నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ కొత్త ప్రయోగం..




**హైదరాబాద్** పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తన అభిమానులను ఎప్పటికప్పుడు ఆశ్చర్యపరుస్తూ వస్తున్నారు. తాజాగా ఆయన క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ నుంచి విడుదలైన ఒక స్పెషల్ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా విడుదలైన ఈ వీడియో అభిమానుల్లో భారీ ఉత్కంఠను రేపింది. పూర్తిగా జపనీస్ థీమ్, మార్షల్ ఆర్ట్స్ అంశాలతో రూపొందిన ఈ వీడియో విజువల్స్ పరంగా చాలా స్టైలిష్‌గా ఉంది.నిఎర్రటి సూర్యుడు, జపనీస్ అక్షరాలు, పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్‌తో వీడియో ప్రారంభమవుతుంది. చివర్లో కటానా కత్తిని పట్టుకున్న ఓ వ్యక్తి పీకే అక్షరాలు ఉన్న టీషర్ట్‌లో కనిపించడంతో అతడు పవన్ కళ్యాణ్ అయ్యుండొచ్చన్న ఊహాగానాలు అభిమానుల్లో మొదలయ్యాయి. అంతేకాదు, చివరి సన్నివేశంలో గాలిలోకి ఎగిరి కిక్ ఇచ్చే షాట్ చూపించడంతో ఫ్యాన్స్‌లో ఉత్సాహం మరింత పెరిగింది.నిఈ వీడియో చూసిన అభిమానులు పవన్ కళ్యాణ్ తన క్రియేటివ్ వర్క్స్ బ్యానర్ ద్వారా భారీ మార్షల్ ఆర్ట్స్ ప్రాజెక్ట్‌ను ప్లాన్ చేస్తున్నారా, లేక బ్యానర్ రీ లాంచ్ కోసం మాత్రమే ఈ వీడియోనా అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఓజీ సినిమాలో గ్యాంగ్‌స్టర్ పాత్రలో ఆకట్టుకున్న పవన్ కళ్యాణ్, ఇప్పుడు మళ్లీ మార్షల్ ఆర్ట్స్ వైపు దృష్టి పెట్టడం ఆయన క్రియేటివ్ ఆలోచనలకు మరో నిదర్శనంగా మారింది. ఇది సినిమా, వెబ్ సిరీస్ లేదా ప్రత్యేక ప్రాజెక్ట్ ఏదైనా కావొచ్చని సినీ వర్గాలు చర్చిస్తున్నాయి.నిప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి హోదాలో రాజకీయ బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, సినిమాలపై పవన్ కళ్యాణ్ ఆసక్తి తగ్గలేదని ఈ వీడియో స్పష్టం చేస్తోంది. ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రాన్ని వేసవి సీజన్‌లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. అలాగే మరో భారీ ప్రాజెక్ట్‌కు కూడా ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. కెరీర్ ప్రారంభం నుంచే కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన పవన్ కళ్యాణ్, తమ్ముడు, బద్రి, జానీ వంటి సినిమాల్లో తన మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. తాజా స్పెషల్ వీడియో కూడా ఆయన ఫిట్‌నెస్, ఫైట్ సీన్స్‌పై ఉన్న ప్రత్యేక ఆసక్తిని మరోసారి గుర్తు చేస్తోంది.

# సమంత మా ఇంటి బంగారం నుంచి సాలిడ్ అప్డేట్ జనవరి 9న టీజర్ విడుదల




**హైదరాబాద్** స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం సినిమాల ఎంపికలో ఎంతో జాగ్రత్తగా ముందుకు సాగుతోంది. వెబ్ సిరీస్‌లకు ప్రాధాన్యం ఇస్తూనే తన నటనా పరిధిని విస్తరిస్తున్న ఆమె, బాలీవుడ్ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న తర్వాత మళ్లీ పూర్తి స్థాయి తెలుగు సినిమాపై దృష్టి పెట్టింది. ఇటీవలి కాలంలో శుభం సినిమాలో చిన్న పాత్రతో ప్రేక్షకులను పలకరించిన సమంత నుంచి ప్రధాన పాత్రలో సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఆ నిరీక్షణకు తెరదించుతూ ఆమె నటిస్తున్న క్రైమ్ యాక్షన్ కథాంశంతో రూపొందుతున్న మా ఇంటి బంగారం సినిమా నుంచి కీలక సమాచారం వెలువడింది.నికొన్ని కారణాల వల్ల ఆలస్యమైన ఈ సినిమా ఇటీవల మళ్లీ పట్టాలెక్కింది. దర్శకురాలు నందిని రెడ్డి నేతృత్వంలో షూటింగ్ ప్రక్రియను వేగంగా పూర్తి చేసే దిశగా చిత్ర బృందం అడుగులు వేస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మాస్ పోస్టర్‌ను విడుదల చేసిన సమంత, జనవరి 9న టీజర్‌ను విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. పోస్టర్‌లో సమంత పవర్ ఫుల్, ఇంటెన్స్ లుక్‌లో కనిపించడంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. ఇప్పటివరకు ఆమె చేసిన పాత్రలకు భిన్నంగా ఈ చిత్రంలో క్రైమ్ యాక్షన్ నేపథ్యంలో గట్టి పాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది.నిఈ చిత్రానికి కథను ప్రముఖ దర్శకుడు రాజ్ నిడుమోరు అందించడం విశేషం. అలాగే ఈ సినిమాను సమంత తన సొంత నిర్మాణ సంస్థ ద్వారా నిర్మిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్ ఆమెకు మరింత ప్రత్యేకంగా మారింది. సంగీతాన్ని సంతోష్ నారాయణన్ అందిస్తుండటంతో నేపథ్య సంగీతం, పాటలపై కూడా భారీ అంచనాలు నెలకొన్నాయి. కమర్షియల్ అంశాలతో పాటు బలమైన కథనం, ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాలతో ఈ సినిమా రూపొందుతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి.నిమొత్తానికి వెబ్ సిరీస్‌లతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపు సంపాదించిన సమంత, ఇప్పుడు తెలుగులో ఒక పవర్ ఫుల్ థియేటర్ సినిమా ద్వారా ప్రేక్షకుల ముందుకు రాబోతుండటంతో అభిమానుల్లో ఉత్కంఠ పెరిగింది. జనవరి 9న విడుదలయ్యే టీజర్‌తో మా ఇంటి బంగారం సినిమాపై మరింత స్పష్టత వచ్చే అవకాశముందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

# వేదిక మార్పుపై బంగ్లాదేశ్ అభ్యర్థనను తిరస్కరించిన ఐసీసీ




**ముంబై** టీ20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్ వేదికగా జరగాల్సిన మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలంటూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు చేసిన అభ్యర్థనను అంతర్జాతీయ క్రికెట్ మండలి తిరస్కరించినట్లు తెలుస్తోంది. ఈ అంశంపై ఐసీసీ, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మధ్య వర్చువల్ సమావేశం జరిగినట్టు సమాచారం. సమావేశంలో బంగ్లాదేశ్ చేసిన విజ్ఞప్తిని అంగీకరించే అవకాశం లేదని ఐసీసీ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ప్రపంచకప్‌లో పాల్గొనాలంటే షెడ్యూల్ ప్రకారం భారత్‌కు రావాల్సిందేనని, ఒకవేళ రాకపోతే కీలకమైన పాయింట్లను కోల్పోయే ప్రమాదం ఉంటుందని బంగ్లాదేశ్ బోర్డుకు ఐసీసీ తెలియజేసినట్టు సమాచారం. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు.నిప్రపంచకప్‌లో బంగ్లాదేశ్ జట్టు ఫిబ్రవరి 7వ తేదీన వెస్టిండీస్‌తో తన తొలి మ్యాచ్‌ను ఆడనుంది. ఈ మ్యాచ్ కోల్‌కతాలో జరగాల్సి ఉంది. అనంతరం ఇంగ్లండ్, నేపాల్ జట్లతో కూడా మ్యాచ్‌లు ఉన్నాయి. భద్రతా కారణాలను చూపిస్తూ భారత్‌కు జట్టును పంపడంపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాల నేపథ్యంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య క్రికెట్ సంబంధాలు కొంతకాలంగా ఉద్రిక్తంగా కొనసాగుతున్నాయి.నిఇటీవల బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన దాడుల నేపథ్యంలో ఇరు దేశాల మధ్య రాజకీయ, క్రీడా సంబంధాలు మరింత బలహీనపడ్డాయి. ఈ పరిణామాల క్రమంలోనే ఐపీఎల్ నుంచి బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్‌ను తొలగించడంపై పెద్ద దుమారం చెలరేగింది. ఈ ఘటనలన్నింటి ప్రభావం ఇప్పుడు ప్రపంచకప్ వేదికల అంశంపైనా పడింది. అయినప్పటికీ టోర్నీ నిర్వహణలో ఎలాంటి మార్పులు చేయబోమని ఐసీసీ కఠినంగా వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది.

# అక్కడి నుంచే వచ్చిన వాళ్లకే జట్టులో చోటు దక్కుతోంది అంటూ ఘాటు వ్యాఖ్యలు చేసిన రాబిన్ ఉతప్ప




**హైదరాబాద్** జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో జరగనున్న మూడు వన్డేల సిరీస్‌కు భారత జట్టును ఎంపిక చేసిన తీరు తీవ్ర చర్చకు దారి తీసింది. ముఖ్యంగా ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో అద్భుతమైన సెంచరీ సాధించిన రుతురాజ్ గైక్వాడ్‌కు ఈ సిరీస్‌లో అవకాశం కల్పించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఎంపికపై మాజీ భారత వికెట్ కీపర్ బ్యాటర్ రాబిన్ ఉతప్ప తీవ్రంగా స్పందించారు. సెలక్టర్ల నిర్ణయం తనను తీవ్రంగా నిరాశకు గురి చేసిందని ఆయన వ్యాఖ్యానించారు.నిభారత క్రికెట్ వ్యవస్థలో కొన్ని ప్రాంతాల నుంచి వచ్చిన ఆటగాళ్లకే ఎక్కువ ప్రాధాన్యం దక్కుతోందన్న భావన బలపడుతోందని ఉతప్ప అభిప్రాయపడ్డారు. ముంబయి, ఢిల్లీ, పంజాబ్ వంటి ప్రధాన క్రికెట్ కేంద్రాల నుంచి రాకపోతే, ప్రతిభ ఉన్నా సరే ఆటగాళ్లు జట్టులో స్థానం సంపాదించుకోవడం మరింత కష్టమవుతోందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి నిర్ణయాలు ఆటగాళ్లపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని పెంచుతాయని, అయినప్పటికీ నిరుత్సాహపడకుండా కష్టపడి ముందుకు సాగాల్సిందేనని సూచించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ సానుకూల అంశాలను వెతుక్కోవడమే ఆటగాళ్లను గొప్ప స్థాయికి తీసుకెళ్తుందని ఉతప్ప పేర్కొన్నారు.నిరుతురాజ్ గైక్వాడ్ 2022లో తొలి వన్డే ఆడగా, ఇప్పటివరకు 9 వన్డే మ్యాచ్‌ల్లో మాత్రమే భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ మ్యాచ్‌ల్లో అతడు 228 పరుగులు చేసి ఒక సెంచరీ, ఒక అర్ధశతకం సాధించాడు. ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌లో రెండో మ్యాచ్‌లో అతడు 105 పరుగులతో మెరిశాడు. ఆ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీతో కలిసి 195 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించాడు. అయినప్పటికీ తాజా వన్డే సిరీస్‌కు ఎంపిక కాకపోవడం క్రికెట్ వర్గాల్లోనే కాదు, అభిమానుల్లోనూ తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com

## సమస్యపై స్పందించిన సీఐ గోవిందరెడ్డికి తుంగతుర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జనవరి 7, మనవార్త.** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పీర్జాదిగూడ డివిజన్ పరిధిలోని పీర్జాదిగూడ మినీ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలలో రాత్రి సమయాలలో విచ్చలవిడిగా మందుబాబులు మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించి సీసాలు తదితర వస్తువులు అక్కడే వదిలేయడం, ఆ మార్గం గుండా వెళ్లే ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కల్పిస్తూ ఇబ్బందులు పెడుతున్నారని వచ్చిన



ఫిర్యాదుల నేపథ్యంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆ విషయాన్ని మేడిపల్లి సిఐ గోవిందరెడ్డికి తెలపడంతో వెంటనే స్పందించిన మేడిపల్లి సిఐ గోవిందరెడ్డి ఇతర పోలీసు అధికారులు మినీ ట్యాంక్ బండ్ ప్రాంతంలో పర్యటించి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ మందు బాబుల వల్ల, వాకర్స్ కి, పరిసర ప్రాంత ప్రజలకు గత కొంతకాలంగా చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని, ఆ ప్రాంతాలలో పోలీసుల గస్తీ ముమ్మరం చేయాలని, రాత్రి సమయాలలో పోలీస్ పెట్రోలింగ్ తప్పకుండా ఉండాలని విజ్ఞప్తి చేశామని, సానుకూలంగా స్పందించిన సిఐ గోవిందరెడ్డి మినీ ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో పర్యటించడం సీసీ కెమెరాలు మరమ్మత్తులు చేసి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పడం సంతోషకరమని, నిరంతరం ప్రజల యొక్క శాంతి భద్రతలను పరిరక్షిస్తూ అహర్నిశలు కృషి చేస్తున్న సిఐ గోవిందరెడ్డికి, ఎస్ఐకి వారి సిబ్బందికి స్థానిక ప్రజలు, తుంగతుర్తి రవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ని ఈ కార్యక్రమం లో ఎస్ ఐ కృష్ణయ్య, వీరబాబు,రవి కుమార్,వారి సిబ్బంది, స్థానిక కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మహత్య కు పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి..



**ఇల్లందకుంట,జనవరి 0 7, (మనవార్త ప్రతినిధి):** ఇల్లందకుంట మండలం లక్ష్మాజీపల్లి గ్రామానికి చెందిన వేమా రాజు(36) గత కొద్దీ రోజులుగా తాగుడుకు బానిసై తన భార్య పుట్టింటికి వెళ్లి రావట్లేదని దిగులు చెంది మనస్థాపం తో ఈ నెల 02 న గడ్డి మందు త్రాగినాడు. వరంగల్ ఎం జి ఎం లో చికిత్స పొందుతూ బుధవారం మరణించాడు. అని మృతుని తల్లి వేమా విమల పిర్యాదు మేరకు ఇల్లందకుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని చేసి దర్యాప్తు చేపట్టారు.

## పోలీసుల ఆరోగ్యమే ప్రజలకు రక్షణ



**–జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.లి...**

**మన వార్త ప్రతినిధి ముస్తాబాద్,జనవరి 07:** –రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పోలీస్ అధికారులకు,సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు. నిశాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం శ్రమించే పోలీసులు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్లో పోలీస్ అధికారులకు, సిబ్బందికి శ్రీ తిరుమల నర్సింగ్ హోమ్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ ప్రారంభించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం సేవలందించే పోలీసుల ఆరోగ్యం అత్యంత ముఖ్యమని, పోలీసులు ఆరోగ్యంగా వున్నప్పుడే సమాజానికి మెరుగైన సేవలు అందించగలరని,ఆరోగ్య పరిరక్షణ కోసం పోలీసులు ఆరోగ్య పరీక్షలకై సమయాన్ని కేటాయించాలన్నారు. విధి నిర్వహణకై అంకితమైన పోలీసుల సంక్షేమన్ని దృష్టిలో ఉంచుకొని ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఈశిబిరాలను పోలీసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యుల బృందం పాల్గొని వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు, ఆరోగ్య సూచనలు అందించారు. రోజువారి పని ఒత్తిడి,ఫీల్డ్ పనులు,రాత్రి పూట డ్యూటీ కారణంగా వివిధ ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇలాంటి వైద్య శిబిరాలు పోలీస్ సిబ్బందికి ఎంతో ఉపయుక్తమని, వైద్యులు పేర్కొన్నారు. నిఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు వైద్య నిపుణులు, సిబ్బందికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలియజేసారు. నిఈ కార్యక్రమంలో సి.ఐ మొగిలి, ఎస్.ఐ గణేష్ ,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక

**–రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక పట్ల బెజ్జంకిలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు...**

**బెజ్జంకి, జనవరి 7 ( మన వార్త ప్రతినిధి)** మానకొండూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షునిగా నియమించడాన్ని హర్షిస్తూ సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకొని నంబరాలు కాంగ్రెస్



నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, లింగాల శ్రీనివాస్,బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువతి మిస్సింగ్ కేసు నమోదు..



**జమ్మికుంట, జనవరి 07( మన వార్త ప్రతినిధి):** యువతి కనబడటం లేదని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు. మండలం బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన రాపెల్లి రమేష్ అనే అతడు బుదవారం తన భార్య రమతో కలిసి హనుమకొండలో ఫంక్షన్ కు వెళ్లి ఇంటికి తిరిగి సాయంత్రం వచ్చేసరికి తన చిన్న కూతురు అయిన రాపెల్లి ప్రసన్న( 23) ఇంట్లో కనిపించడం లేదని తమకు తెలిసిన స్నేహితులు మరియు బంధువులను విచారించగా ఆచూకీ తెలియలేదని యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## ఆర్టిఐ2026 క్యాలెండర్ ను ఆవిష్కరన...




**జమ్మికుంట/ హుజూరాబాద్, జనవరి 0 7, (మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణ పరిధిలోని పోలీస్ స్టేషన్ నందు సిఐ కరుణాకర్ చేతుల మీదుగా ఆర్టిఐ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిఐ తెలంగాణ జాయింట్ సెక్రటరీ దొడ్డే రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సామాన్యులకు ఆర్టిఐ సమాచార హక్కు చట్టం కార్యకర్తలు ప్రజల పట్ల నిష్పక్షపాతంగా పని చేస్తారని, ఆర్టిఐ కార్యకర్తలు ప్రజలతో ఒక సామాన్యులుగా వ్యవహరిస్తూ ప్రజల సమస్యల కోసం కృషి చేస్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఉభయ తెలుగు రాష్ట్రాల నందు ప్రజలకు ఆర్టిఐ వారు అందుబాటులో ఉంటారని సమాచార హక్కు చట్టం ఎటువంటి సమస్యకైనా పరిష్కారం దిశగా కృషి చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ పట్టణ సిఐ మాట్లాడుతూ ఆర్టిఐ క్యాలెండర్ను ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు, ఆర్ టి ఐ ప్రజల యొక్క సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తుందన్నారు. భవిష్యత్తులోనూ ఈ ఒరవడి కొనసాగించాలని ఆకాంక్షించారు. అనంతరం జమ్మికుంట పట్టణ పరిధిలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ, ఎస్సై నాగరాజు ఆర్టిఐ క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్టిఐ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ టి ఐ తెలంగాణ స్టేట్ జాయింట్ సెక్రెటరీ దొడ్డే రాజేంద్రప్రసాద్, హుజురాబాద్ సిఐ కరుణాకర్, ఆర్.టి.ఐ జిల్లా అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ ,ఎస్సై నాగరాజు, రాధాకృష్ణ, రాజేశ్వరరావు, సలీం తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట కొత్త సిపిగా సాధన రేష్మి పెరుమాళ్



**బెజ్జంకి, జనవరి 7(మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా నూతన పోలీస్ కమిషనర్ గా రేష్మి పెరుమాళ్ నీ నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుత సిపి విజయ్ కుమార్ ఎస్పీ జాయింట్ సీపీగా బదిలీ అయ్యారు. సిద్దిపేట సిపిగా విధులు నిర్వహించిన విజయ్ కుమార్ జిల్లావ్యాప్తంగా డ్రగ్ రహిత జిల్లాగా మార్చడానికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని, సీపీ విజయ్ కుమార్ చేసిన కృషి,స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించి గుర్తింపు పొందిదని వినికిడి. సిద్దిపేట నూతన సీపీ గా రేష్మి పెరుమాళ్ అతి త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నారని సమాచారం.

## ఎస్సీ ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు బిఆర్ఎస్ అండ

**–ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి (ఎస్ డివి ఏం సి) నాయకత్వానికి సభ్యుడు శరణ్ గిరి డంపాలా మద్దతు...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, జనవరి 7 మన వార్త :** ఎస్సీ ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ యాక్ట్ అమలు పర్యవేక్షణ కమిటీ (ఎస్ డివి ఏం సి) సభ్యుడు శరణ్ గిరి డంపాలా అల్వాల్‌లో జరిగిన బిఆర్ఎస్ విలేకరుల సమావేశంలో పాల్గొని, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నాయకత్వానికి అండగా నిలుస్తూ బిఆర్ఎస్ పార్టీకి తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. నిఈ సందర్భంగా శరణ్ గిరి డంపాలా మాట్లాడుతూ, ఎస్సీ/ఎస్టీ వర్గాల సంక్షేమం, హక్కుల రక్షణ కోసం బిఆర్ఎస్ పార్టీ, ప్రజాప్రతినిధులు చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని పేర్కొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే నాయకుడిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరంతరం పోరాడుతున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్న నాయకత్వానికి తమ పూర్తి మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. నిఎమ్మెల్యే పై బీజేపీ నాయకుల వ్యాఖ్యలను ఖండించిన బిఆర్ఎస్నిఅల్వాల్ బీజేపీ నాయకులు మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ అల్వాల్ బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేకంగా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుల వ్యాఖ్యలు వాస్తవ రహితమైనవని, రాజకీయ లబ్ధి కోసం కావాలనే చేస్తున్న విమర్శలుగా బిఆర్ఎస్ నేతలు అభివర్ణించారు. నివిలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల సమీకరణలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేసిన కృషి అపారమని తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గ ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన విక్రమార్కుడిలా నిరంతరం పోరాడుతున్నారని ప్రశంసించారు. నిరైల్వే సమస్యల పరిష్కారానికి కీలక పాత్రనిముఖ్యంగా మల్కాజిగిరి నియోజకవర్గంలోని రైల్వే వలయంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి, ఆర్‌యూబీ రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు సమీకరించారని తెలిపారు. కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత ఎమ్మెల్యేకే దక్కుతుందని బిఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. నిఅలాంటి అభివృద్ధి పనులను పక్కన పెట్టి, అవగాహన లేకుండా బీజేపీ నాయకులు విమర్శలు చేయడం సరికాదని మండిపడ్డారు. నిడిబేట్‌కు సిద్ధం బీజేపీకి బహిరంగ సవాల్నిబీజేపీ నాయకులు నిజాలు తెలుసుకోకుండా ఏది పడితే అది మాట్లాడొద్దని బిఆర్ఎస్ నేతలు హెచ్చరించారు. ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిపై ఏవైనా సందేహాలు ఉంటే బహిరంగ డిబేట్‌కు సిద్ధమని స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టను దిగజార్చేలా మాట్లాడితే దేనికైనా సిద్ధమని బీజేపీ నాయకులకు బిఆర్ఎస్ నేతలు బహిరంగ సవాల్ విసిరారు. నిఅభివృద్ధిని చూసి ఓర్వలేకే విమర్శలునిమల్కాజిగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీజేపీ నాయకులు అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## కోకోనట్ వాటర్ ని ఈ సమయంలో తీసుకుంటే..



వేసవి కాలం మొదలెంది.. ఉదయం 8 గంటలు నుంచే సూర్యుడు భగభగ మండుతున్నాడు. దీని వల్ల ప్రజలు వారి రోజువారీ పనులు కూడా చేసుకోలేకపోతున్నారు. చెమటలు పట్టి మన శరీరంలో ఉండే లవణాలు బయటకి పోతాయి. ఈ సమయంలో చల్లగా ఏదైనా తాగాలనిపిస్తుంది. కొందరు శీతల పానీయాలు, ఐస్ క్రీం లాంటివి తీసుకుంటారు. ఇవి తీసుకోవడం కొంతవరకే మంచిదే కానీ, కొత్త రోగాలను తెచ్చిపెడతాయి. వేసవి వచ్చిందంటే చాలా మంది బాగా అలసిపోతారు. ఎందుకంటే మన శరీరంలో ఉండే నీరు బయటకు పోతుంది. కాబట్టి, ఎక్కువ నీరు ఉన్న ఆహారాన్ని జ్యూస్‌లతో కలిపి తీసుకోవాలి. ఎండాకాలం ఎంత ఎండగా ఉన్నా శరీరంలో నీరు, లవణాలు క్రమం తప్పకుండా భర్తీ చేస్తే మారుతూ ఉంటే వేసవి కాలం ముగిసే వరకు ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవు. కాబట్టి, నీటి శాతం ఎక్కువ ఉండే ఆహారాలను, జ్యూస్ లను తీసుకోవాలి. చాలా మంది కోకోనట్ వాటర్ తీసుకుంటారు. అయితే, ఇది ఏ సమయంలో తీసుకోవాలో ఇక్కడ చూద్దాం.. నీరు ఎక్కువగా ఉండే ఆహారాలలో కొబ్బరి బొండం కూడా ఒకటి. ఈ ప్రకృతిలో చాలా ఆహారాలు కలుషితమవుతాయి, కానీ కొబ్బరి బొండం మాత్రమే చెట్టు నుంచి దొరుకుతుంది. అయితే, దీన్ని తాగడానికి కూడా ఒక సమయం ఉంటుంది. ఆ సమయంలో తీసుకుంటే.. అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయి. నివేదికల ప్రకారం, కొబ్బరి బొండం ఉదయం 10 గంటలలోపు తాగాలి. ఇది మన శరీరంలో సెలైన్ వాటర్‌లా పని చేస్తుంది. అందుకే మనం అలసిపోయినప్పుడు కానీ, మోషన్స్ అయినప్పుడు కానీ కోకోనట్ వాటర్ తాగమని వైద్యులు చెబుతారు.